ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 85 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | సోమవారం 1 డిసెంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 85 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | MON 1 DECEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...
# 11 మంది దుర్మరణం

- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
- వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం



తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో..



## ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలి

- ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలని ఈసీని కోరిన టీడీపీ
- ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం అనంతరం లావు శ్రీకృష్ణ దేవరాయలు వెల్లడి
- ఇతర రాష్ట్రాల్లో ఈసీ చేపట్టిన సవరణను స్వాగతిస్తున్నామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో ఏపీలోనూ ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని టీడీపీ పార్లమెంటరీ

వివరాలు 2లో..

# ‘పేదల సేవలో’ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి..
## టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన

- నిరంతరం ప్రజల్లో ఉండాలని హితవు
- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న టీడీపీ అధినేత
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే వారే నాయకులుగా రాణిస్తారని ఆయన చెప్పారు. ఈమేరకు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘పేదల సేవలో’ కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలని నేతలకు తెలిపారు. ‘పేదల సేవలో’ కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం ప్రస్తుతం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు.

## అధికారులు ప్రతి కాల్ కు స్పందించాలన్న హోంమంత్రి అనిత



- దిత్వా తుపానుపై హోంమంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- 5 జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ
- లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు
- దక్షిణాంధ్రలో భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో ఏర్పడిన ‘దిత్వా’ తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోంమంత్రి అనిత సచివాలయంలో ఉన్నతాధికారులు, 5 జిల్లాల కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సహాయం కోసం వచ్చే ప్రతి కాల్‌కు తక్షణమే స్పందించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడటమే లక్ష్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో భాగంగా ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి

వివరాలు 2లో..

## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ... 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు
- వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు
- ప్రభుత్వ ‘పూనా మర్గం’ పునరావాస విధానంతోనే మార్పు
- లొంగిపోయిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం, ఇతర ప్రయోజనాలు
- గ్రామస్తుల మద్దతు కరువవడంతోనే లొంగుబాటని వెల్లడి

వివరాలు 2లో..



## తరుముకొస్తున్న దిత్వా తుపాను...
### 20 సెం.మీ పైగా వర్షం పడే అవకాశం



- నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆకస్మిక వరదల హెచ్చరిక
- మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- తీరం దాటకుండానే బలహీనపడనున్న దిత్వా తుఫాను
- దక్షిణ కోస్తా, రాయలసీమలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులు
- రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అధికార యంత్రాంగం అప్రమత్తం

వివరాలు 2లో..

## ‘ఐబొమ్మ’ వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను
### సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

- ‘ఐబొమ్మ’ రవిని కాదు, సినిమా మాఫియాను ఉరితీయాలన్న నారాయణ
- వందల రూపాయల టికెట్ ధరల వల్లే ఇలాంటివి పుట్టుకొస్తున్నాయని వెల్లడి
- వ్యవస్థలోని లోపాలే రవి లాంటి వారిని తయారుచేస్తున్నాయని వ్యాఖ్యలుస
- ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది పుడతారన్న నారాయణ



వివరాలు 2లో..

## ఏపీ హక్కుల కోసం పార్లమెంటులో పోరాడాలని వైసీపీ ఎంపీలకు జగన్ పిలుపు

- నేటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు
- రైతుల సమస్యలపై పార్లమెంటులో గట్టిగా పోరాడాలని ఎంపీలకు జగన్ సూచన
- తుపాను నష్టపరిహారం, కనీస మద్దతు ధర కోసం పట్టుబట్టాలని ఆదేశం
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు
- ఉపాధి హామీ కార్డుల తొలగింపు, శాంతిభద్రతల క్షీణతపై గళమెత్తాలని దిశానిర్దేశం

వివరాలు 2లో..



## భారత క్రీడారంగానికి ఇది ‘సూపర్ హిట్’ నెల:
### ‘మన్ కీ బాత్’లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం



- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు
- విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధానికి అసలు ఎన్ని ఎకరాలు కావాలి? భూసమీకరణ ఆగదా?

ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.

**యాభై నాలుగువేల ఎకరాల్లో...**

రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.

**పదకొండేళ్ల నుంచి...**

ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

**మొదటి దశలో ఇచ్చిన భూముల్లో...**

మొదటి దశలో ఇచ్చిన భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

# అధికారులు ప్రతి కాల్ కు స్పందించాలన్న హోంమంత్రి అనిత

- మొదటి పేజి తరువాయి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. (నవంబర్ 30), రేపు (డిసెంబర్ 1) తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. "ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అధికారులను ముందే నియమించాలి. ప్రజల నుంచి కంట్రోల్ రూమ్‌లకు వచ్చే ఒక్క కాల్‌ను కూడా విస్మరించకూడదు" అని అనిత గట్టిగా సూచించారు. బలమైన ఈదురుగాలులకు చెట్లు, హోర్డింగులు కూలే ప్రమాదం ఉన్నందున వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా, తాము అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. మరోవైపు, దక్షిణాంధ్ర జిల్లాల్లో గంటకు 50-70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచింది. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారుల సూచనలు పాటించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఏపీ హక్కుల కోసం పార్లమెంటులో పోరాడాలని వైసీపీ ఎంపీలకు జగన్ పిలుపు

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంతో పాటు, ఆంధ్రప్రదేశ్ హక్కుల సాధన కోసం పార్లమెంటులో గట్టిగా పోరాడాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీలతో సమావేశమయ్యారు. తుఫాను నష్టంతో పాటు, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ) లభించకపోవడంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఈ అంశాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. 'మొంథా' తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, సర్వం కోల్పోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయని జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తమ ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా నేరుగా పంటలను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించిందని, ఇప్పుడు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో రైతులు దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని ఆవేదన చెందారు. వరి, మొక్కజొన్న, మినుములు, పత్తి, కంది, అరటి, మిర్చి, మామిడి వంటి అన్ని ప్రధాన పంటలకు మద్దతు ధర పడిపోయిందని, దీనివల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించి, రైతులకు తక్షణమే అత్యవసర సహాయ నిధులతో పాటు, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ఒత్తిడి తీసుకురావాలని ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రీమియం భారం లేకుండా ఉచిత పంటల బీమా అందించామని, ఇప్పుడు ఆ పథకాన్ని నిలిపివేయడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఈ-క్రాప్ నమోదును నిలిపివేయడంతో పరిహారం పొందేందుకు కూడా రైతులు అనర్హులుగా మారుతున్నారని అన్నారు. మిర్చి రైతులకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి మోసం చేశారని, మామిడి రైతులను కూడా ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు.

ఇదే సమయంలో, రాష్ట్రవ్యాప్తంగా 18.63 లక్షలతో సహా మొత్తం లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులను రద్దు చేయడంపై జగన్ మండిపడ్డారు. దీనివల్ల గ్రామీణ కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నాయని, వెంటనే అర్హులైన వారి కార్డులను పునరుద్ధరించి, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేయాలని ఎంపీలకు సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంటును ముక్కలు చేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్లాంటుకు సొంత గనులు కేటాయించి, వేలాది మంది కార్మికుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజకీయ కక్ష సాధింపులు పెరిగిపోయాయని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, ఉపాధి కల్పన, హక్కుల పరిరక్షణ కోసం పార్లమెంటు వేదికగా గట్టిగా పోరాడాలని జగన్ తన ఎంపీలకు స్పష్టం చేశారు.

# తరుముకొస్తున్న దిత్వా తుపాను...

## 20 సెం.మీ పైగా వర్షం పడే అవకాశం

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, దీనివల్ల ఈ జిల్లాల్లో రేపు ఆకస్మిక వరదలు సంభవించవచ్చని తెలిపారు. ఇవాళ నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రజలను అప్రమత్తం చేసింది. తుపాను ముప్పు దృష్ట్యా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. తుపాను ప్రభావంతో ఆదివారం దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

వర్షాలతో పాటు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, అప్పుడప్పుడు వాటి వేగం 80 కిలోమీటర్లకు చేరే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఉత్తర కోస్తాలో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, సోమవారం వరకు మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం సూచించింది. కృష్ణపట్నం పోర్టులో మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను, విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో రెండో నంబర్ హెచ్చరికలను ఎగురవేశారు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

తుపాను హెచ్చరికలతో రాష్ట్ర హోంమంత్రి వి. అనిత అధికారులను అప్రమత్తం చేశారు. విపత్తుల నిర్వహణ శాఖ ఇప్పటికే సహాయక చర్యల కోసం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించింది. మరో మూడు బృందాలను సిద్ధంగా ఉంచింది. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ...

## 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. "మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు.

లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్టు కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తారు. గత 20 నెలల్లో దంతెవాడ జిల్లాలో 165 మంది రివార్డు ఉన్న మావోయిస్టులతో సహా మొత్తం 508 మంది లొంగిపోయారని అధికారులు తెలిపారు. ఈ పరిణామం హింసారహిత బస్తర్ దిశగా వేసిన మరో కీలక అడుగు అని వారు అభివర్ణించారు.

# భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల:

## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు.

అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ-ఫైనల్‌లో ఇరాన్‌పై 33%-%21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35%-%28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయం తర్వాత తాను జట్టు సభ్యులను తన నివాసంలో కలుసుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. "మిత్రులారా, వీటన్నింటికన్నా ఎక్కువగా మన మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడంపై చర్చ జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ టోర్నమెంట్‌లో మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచింది. ఈ జట్టులోని ప్రతి క్రీడాకారిణిని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నేను ఈ జట్టును ప్రధానమంత్రి నివాసంలో కలిశాను. నిజంగా, ఈ జట్టు ధైర్యం, పట్టుదల మనకు ఎంతో నేర్పుతాయి. మన క్రీడా చరిత్రలోని గొప్ప విజయాలలో ఇదొకటి. ఇది ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ విజయాలు భారత క్రీడాకారుల అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన కొనియాడారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...

## 11 మంది దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలి

- మొదటి పేజి తరువాయి

పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. సోమవారం నుంచి పార్లమెం ట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, ఆదివారం ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ప్రభుత్వం అన్ని పార్టీలను కోరింది. అయితే, ఇదే సమావేశంలో ప్రతిపక్షాలు ఓటర్ల జాబితా సవరణపై ఉన్న ఆందోళనలపై పార్లమెంటులో చర్చ జరగాలని పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ తరఫున లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఏపీలో ఓటర్ల జాబితా సవరణ ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో తాము పలు కీలక అంశాలను లేవనెత్తినట్లు తెలిపారు. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ అంశంపై ఈ సమావేశాల్లో సమగ్ర చర్చ జరగాలని కోరినట్టు వివరించారు. ఈ వివాదం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ జీవన్ మిషన్ గురించి కూడా ప్రస్తావించినట్లు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. ఈ పథకం అమలు విధానం, దాని ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చేకూరే ప్రయోజనాలపై స్పష్టత కోసం పార్లమెంటులో చర్చ జరపాలని కోరినట్లు చెప్పారు. దీనివల్ల పథకం అమలులో పారదర్శకత వస్తుందని, రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకునేందుకు వీలుగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో %ూ×=% షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం మరో వారం పాటు పొడిగించింది. రాబోయే ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలను మరింత కచ్చితంగా, సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తాజా షెడ్యూల్ ప్రకారం, గణన ప్రక్రియను డిసెంబర్ 11 వరకు పొడిగించారు. ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబర్ 16న ప్రచురించి, 2026 జనవరి 15 వరకు అభ్యంతరాలు, చేర్పులకు అవకాశం కల్పిస్తారు. తదుపరి దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం ఉంది.

# 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

సీపీఐ అగ్రనేత కె.నారాయణ 'ఐబొమ్మ' వెబ్‌సైట్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మ రవిని శిక్షించడం కంటే అసలైన సినిమా మాఫియాను ఉరితీయాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తాను కూడా ఐబొమ్మలో ఉచితంగా సినిమాలు చూశానని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టికెట్ ధరలను రూ.600-700కు పెంచితే సామాన్యులు సినిమాలు ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. "కోట్లు ఖర్చుపెట్టి, టికెట్ ధరల కోసం అడుక్కుంటారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందా? కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐబొమ్మ రవి దెబ్బకొట్టారు" అని నారాయణ వ్యాఖ్యానించారు. ఒకరిని జైల్లో వేయడం వల్ల ప్రయోజనం లేదని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.

వ్యవస్థలోని లోపాలను సరిచేయనంత కాలం ఇలాంటి వ్యక్తులు పుట్టుకొస్తూనే ఉంటారని నారాయణ హెచ్చరించారు. "ఒక ఐబొమ్మ రవిని జైలులో వేస్తే మరో వంద మంది వస్తారు. అదే విధంగా, మావోయిస్టు నేత హిడ్మాను చంపడం ద్వారా వెయ్యి మంది హిడ్మాలు పుడతారు" అని అన్నారు. వ్యవస్థాగత వైఫల్యాల వల్లే రవి లాంటి వారు తప్పుడు మార్గంలోకి వెళుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తులను శిక్షించడం సమస్యకు పరిష్కారం కాదని, అసలు సమస్య వ్యవస్థలోనే ఉందని నారాయణ స్పష్టం చేశారు. ఈ వ్యవస్థే ఐబొమ్మ రవి లాంటి వ్యక్తులను సృష్టిస్తోందని, లోపాలను సరిదిద్దకపోతే భవిష్యత్తులోనూ ఇలాంటి వారు వస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు.



# ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులు

## ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఆకలి కేకలు



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 30**

విద్యార్థుల రక్షణ,సంక్షేమం కోసం నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆకలి కేకలు వినిపిస్తున్నాయి.కొనకనమిట్ల ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.విద్యార్థుల పట్ల సిబ్బంది తీవ్రమైన నిర్లక్ష్యం,అవినీతి,నిర్వాహక లోపాలు బయటపడ్డాయి.ఆదివారం రోజున పెన్ పవర్ ప్రతినిధి హాస్టల్‌ను సందర్శించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.హాస్టల్ పరిశీలన సమయంలో ఒక్క విద్యార్థి కూడా కనిపించకపోవడం సిబ్బంది కూడా ఎవరూ లేని పరిస్థితి నెలకొంది.గదులు శుభ్రంగా ఉన్నప్పటికీ విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నట్లు ఎలాంటి సూచనలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.గేటు దగ్గర విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ మాత్రం హాస్టల్‌లో 60 నుండి 70 మంది విద్యార్థులు ఉంటున్నట్లు తెలియచేసారు.వాస్తవ పరిస్థితులు దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.హాస్టల్లో మధ్యాహ్నం భోజనం కోసం ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ నిరాశతో ఇళ్ల బాట పట్టడం స్థానికులను కలచివేసింది.మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు చికెన్ బిర్యాని,రైతా,గోంగూర చట్నీ అందించాల్సి ఉండగా వంటశాలలో అవేమీ లేకపోవడం మెనూ అమలు పూర్తిగా శూన్యమైందని స్పష్టమైంది.

**హాస్టల్లో ఉడకని అన్నం - ఇళ్ల బాట పట్టిన విద్యార్థులు**

వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుస్తున్నారు.మెనూ దేవుడెరుగు విద్యార్థులకు కనీస బోజన వసతి కూడా కల్పించలేని పరిస్థితుల్లో సిబ్బంది ప్రవర్తిస్తూ హాస్టల్ నుండి పిల్లలను ఇళ్లకు పంపించి భోజనం తయారు చేయకుండా చేసినట్లు రికార్డుల్లో చూపిస్తూ సామాగ్రి వాటాలేసుకుని దోచుకుతింటున్నారు.విద్యార్థుల కడుపు కొట్టి మరి సిబ్బంది అవినీతికి పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.హాస్టల్లో పిల్లల సంఖ్యను రికార్డుల్లో నఖిలిగా చూపిస్తూ వంట సరుకులు దోచేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.హాస్టల్లో పిల్లలు లేని పరిస్థితిలో మెనూలో ఉన్న భోజనం ఎక్కడికి వెళుతోంది ? పిల్లల కోసం వచ్చే సామగ్రి ఎవరి ఇంట్లోకి చేరుతోంది ? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**హాస్టల్లో అందుబాటులో లేని వార్డెన్**

హాస్టల్లో విద్యార్థులకు వార్డెన్ అందుబాటులో ఉంటూ వారి సంరక్షణ,భద్రత,శుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించాల్సిన వార్డెన్ అందుబాటులో ఉండడం లేదని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.వారానికి ఒక్కసారి కూడా ఇన్చార్జి వార్డెన్ హాస్టల్ వైపు తొంగి చూడట్లేదని వచ్చినా కూడా పట్టి పట్టనట్లు వ్యవహరించి తనకేమీ సంబంధం లేనట్లు వెళ్ళిపోతుండడంతో హాస్టల్ నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చర్యలు తీసుకోవాలి**

ఇప్పటికైనా ఉన్నాతాధికారులు వెంటనే స్పందించి ఇన్చార్జి బాధ్యతగల వార్డెన్ కాకుండా రెగ్యులర్ వార్డెన్ నియమించాలని స్థానికులు కోరుతున్నారు.అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,హాస్టల్లో జరుగుతున్న అవకతవకలను విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

# కందుకూరులో స్మార్ట్ బజార్, ఆటోనగర్ ఏర్పాటు చేస్తా

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -మొబైల్ టెక్నీషియన్స్ కు ఐడీ కార్డులు పంపిణీ

### అసోసియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 30**

పట్టణ మొబైల్ టెక్నీషియన్స్ అందరూ కొత్తగా ఏర్పాటు చేసుకున్న అసోసియేషన్ ముఖ్య సమావేశానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులందరూ ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ మొబైల్ టెక్నీషియన్స్ అందరూ ఒక్కతాటిపైకి వచ్చి అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. ఏ సభ్యుడికి కష్టం వచ్చినా, మిగతా సభ్యులందరూ అండగా నిలవాలని సూచించారు. అసోసియేషన్ కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరావు భరోసా కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అసోసియేషన్ నిర్వహించుకోవాలని, అలాగే పదవులన్నీ ఏకగ్రీవాలు చేసుకోవడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని వివరించారు. టెలికాం రంగంలో రోజురోజుకు విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా టచ్ మొబైల్స్ రిపేర్ల పై శిక్షణ పొందాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. నెల్లూరు సిటీలో ఏర్పాటు చేసిన విధంగా, చిరు వ్యాపారాలన్నీ ఒకే చోట నిర్వహించుకునేలా, కందుకూరులో కూడా స్మార్ట్ బజార్, అలాగే ఆటోనగర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగేశ్వరావు తెలిపారు. ఆ రెండింటి ఏర్పాటుకు స్థలాలను అన్వేషిస్తున్నామని త్వరలోనే అవి కార్యరూపంలోకి వస్తాయని ఎమ్మెల్యే తెలియజేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. మొబైల్ టెక్నీషియన్స్ కు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అసోసియేషన్ లోగోను ఎమ్మెల్యే ఆవిష్కరించి, సభ్యులందరికీ ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివ నాగరాజు, ప్రకాశం జిల్లా మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కందుకూరు అధ్యక్షులు రియాజ్, ఉపాధ్యక్షులు షేక్ సలాం, సెల్ వరల్డ్ షాప్ నిర్వాహకులు శ్రీకాంత్ పలువురు మొబైల్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# తెలుగు భాషను కాపాడుకోవాలి

### - అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ - దివి సీమ పునర్నిర్మాత మండలి వెంకటకృష్ణ కృష్ణారావు

### - విశ్రాంత సిబిఐ జె డి లక్ష్మీ నారాయణ - ఘనంగా కళామిత్రమండలి 19వ వార్షికోత్సవ వేడుకలు, దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 30**

మన సంస్కృతీ, సంప్రదాయాలతోపాటు మన మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,అది అందరి బాధ్యత అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ 19వ వార్షికోత్సవ వేడుకలు, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆదివారం ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాక్షేత్రం నందు ఘనంగా నిర్వహించారు. సభకు సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించగా, అవార్డ్స్ కమిటీ ఛైర్ పర్సన్ తేళ్ళ అరుణ నిర్వహణలో ముందుగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, అనంతరం స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు.. నూనె వెంకాయమ్మ- వెంకటరత్నం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిదప సంస్థ ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి కళామిత్రమండలి కార్యక్రమాల నివేదికను తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష కోసం, దివిసీమ కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ నిరంతరం తెలుగు భాష కోసం కృషి చేస్తున్న సంస్థ నిర్వాహకులను, మండలి వెంకట కృష్ణారావు పేరిట బుద్ధప్రసాద్ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వారి తండ్రి ప్రజలకు చేసిన నిరూపమాన సేవలను కొనియాడారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతు జన బాంధవుడు, దివిసీమ పునర్నిర్మాత,తెలుగు భాషాభివృద్ధికి తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరిని ఒకే వేదిక పైకి చేర్చి, తెలుగు భాష ఔన్నత్యం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు కృష్ణారావు అని తెలిపారు. 1977 నవంబర్ 19న సంభవించిన దివిసీమ ఉప్పెనకు సముద్ర తీర గ్రామాలు కకావికలమై శవాల దిబ్బగా మారిపోగా, కృష్ణారావు నిద్రాహారాలు మాని దేశ విదేశాల నుంచి స్వచ్ఛంద సంస్థల సహాయాన్ని దివిసీమకు అందించి అచిరకాలంలోనే మరు భూమిగా ఉన్న ప్రాంతాన్ని దివ్య సీమగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనంతరం నిర్వాహకులు జేడీ లక్ష్మీనారాయణకు అతిథులందరి చేతుల మీదుగా నూనె వెంకాయమ్మ -వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు.అలాగే మరో తొమ్మిది మందికి కూడా జాతీయ స్థాయి పురస్కారాలను అందజేశారు.

పురస్కారాలను అందుకున్న వారు వరుసగా డా? నాగభైరవ, డా? మండవ నరసింహారావు స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం డా.కందిమళ్ళ సాంబశివరావు చిలకలూరిపేట ,శ్రీ కొంపల్లి బాలకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం బండ్ల మాధవరావు, విజయవాడ, భూసురపల్లి సుబ్బరత్నం - ఆదిశేషయ్య స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం డా.ఇరపని మాధవి, గుంటూరు, కరణం జ్ఞానేశ్వరి స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం పాతూరి అన్నపూర్ణ, నెల్లూరు, సీతాదేవి-నాగేశ్వరరావు స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం డా . యం. హరికిషన్, కర్నూలు,డా? వంకాయలపాటి రామకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, అద్దంకి , కొలకలూరి స్వరూపరాణి స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, హైదరాబాద్, నన్నపనేని మాధవీలత స్మారక సాహితీ ప్రతిభాపురస్కారం డా.డి.ధాత్రికుమారి, గుంటూరు, మేకల జయరామిరెడ్డి స్మారక క్రీడారత్న ప్రతిభా పురస్కారం డాక్టర్ బాచిన చెంచు గరటయ్యలకు ప్రదానం చేశారు. వీరితోపాటు ప్రముఖ కవి యు.వి.రత్నం, రంగస్థల నటులు పాలేటి బాబూరావు, నృత్య ప్రదర్శన చిన్నారులు టంగుటూరి సాయి ప్రజ్ఞ, నిడమానూరి ఝాన్సీలకు కళామిత్ర ప్రతిభా పురస్కారాలను అందించి, కళామిత్ర మండలి సంస్థ కోసం కృషి చేస్తున్న గుంటూరు సత్యనారాయణ, డా.చౌడం గురుప్రసాద్ (కడప), కప్పగంతు జయరామయ్య, మిడసల మల్లికార్జునరావు తదితరులను కళామిత్ర పక్షాన ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య),సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ,కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి.వి. పూర్ణచందు,నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ సాహితీవేత్త ,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్, నారాయణ విద్యా సోసైటీ వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు తదితరులు మండలి వారు చేసిన సేవలను కీర్తించారు. ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న గౌతం మోడల్ విద్యా సంస్థల చైర్మన్ యం. కొండయ్య, కుర్రా ప్రసాద్ బాబు, ముట్లూరి వెంకయ్య, ఓరుగంటి ప్రసాద్, పాపిశెట్టి శశికుమార్ లు సంస్థ తెలుగు భాషకు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పురస్కార ప్రదాతలు నన్నపనేని రవి, కరణం విమల,యం. సీతారామిరెడ్డి, వి. ఝాన్సీదుర్గ, కొలకలూరి విద్యాధర్ చక్రవర్తి , వంకాయలపాటి బిందు పాల్గొన్నారు.సభకు ముందు నూకతోటి శరత్ బాబు ,డా.మున్నంగి రాజకుమారి తమ గీతాలతో సభను ఆకట్టుకున్నారు. చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారుల చేసిన దేశభక్తి, జానపద నృత్యాలు సభికులను ఎంతగానో అలరించాయి.పురస్కారాల సభ తర్వాత మండలి వెంకట కృష్ణారావు పేరిట జరిగిన స్మారక కవి సమ్మేళనానికి సంచాలకులుగా యం. సూర్యకుమారి, డి.వి.యం. సత్యనారాయణ, గాడేపల్లి దివాకర్ దత్తు, కేయస్వీ ప్రసాదు,ఇనకొల్లు మస్తానయ్యలు వ్యవహరించారు.సభ అనంతరం నిర్వాహకులు అతిథులను, కవి సమ్మేళనంలో పాల్గొన్న 60 మంది కవులను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమాన్ని బీరం అరుణ, కె. బాలకోటయ్య, జి.వి. శేషగిరిరావు,దొద్దాల శ్రీనివాసరావులు, పి.గోవర్ధన్ రెడ్డి , రంగుల సంధ్య, నాళం నరసమ్మ,తదితరులు పర్యవేక్షించారు.

# తల రాతను మార్చే దివ్య గీత ..భగవద్గీత

## - డిసెంబర్ 1 మార్గశిర శుక్ల ఏకాదశి గీతా జయంతి సందర్భంగా...

భగవద్గీత!! ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన గ్రంథాలలో భగవద్గీత అగ్ర స్థానంలో ఉంటుంది. భగవంతుని చేత ప్రత్యక్షంగా..స్వయంగా ఉపదేశించబడిన ఒకే ఒక్క మహితాత్మక జ్ఞాన గ్రంథమిది. మనిషిని ఆవరించి ఉండే సమస్త వ్యామోహాలను..దుఃఖాలను తొలగించి జ్ఞాన గమ్యం వైపు నడిపింప చేసే శక్తి భగవద్గీతకు ఉందనడం అతిశయోక్తి కాదు. మనం ఆశ్రయించ వలసింది భగవంతుని దివ్య శ్రీ చరణాలను అని భగవద్గీత గుర్తు చేస్తుంది. మోక్షాన్ని కేవలం భగవంతుడు మాత్రమే ప్రసాదించ గలడు. జనన మరణ పునరావృత్తి లేని మోక్ష స్థితిని నీవు పొంద దలచుకుంటే ఓ అర్జునా !! నీవు నన్నే శరణు వేడుము అంటూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ప్రబోధించాడు. ఇక భగవద్గీత అవతరణ కూడా అద్భుతంగా ఉంటుంది. కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణుడు అర్జునునికి రథసారథిగా వ్యవహరించాడు. కురుక్షేత్ర సంగ్రామంలో శత్రువులను సంహరించి విజయాన్ని సాధిస్తానంటూ ప్రతిజ్ఞ చేసిన అర్జునుడు తీరా శత్రు సైన్యంలోని తన బంధువులను..గురువులను.. దాయాదులను..భీష్మ ద్రోణుల వంటి మహనీయులను చంపి రాజ్యం సాధించి ఆ రక్తపు కూడు తినడంకంటే మించిన పాపం మరొకటి లేదని.. తనకు రాజ్యం గానీ ..రాజ్య సుఖాలు గానీ వద్దని పలికి విచారంతో..విషాదంతో ధనుర్బాణాలను విడచి యుద్ధ రంగం నుండి దూరంగా వెళ్లి పోతున్న సమయంలో శ్రీకృష్ణ పరమాత్మ పూనుకుని అర్జునునికి గీతోపదేశం చేసి కర్తవ్యాన్ని బోధించి యుద్ధ విముఖుని యుద్ధ సుముఖుని చేసాడు. అర్జునునిలో ఏర్పడిన మోహాన్ని తొలగించి కర్తవ్య పరాయణుని చేసి ధర్మ క్షేత్రమైన కురుక్షేత్రంలో ధర్మానికి విజయం ప్రాప్తించేలా చేసాడు. 18 అధ్యాయాల భగవద్గీతలో 700 శ్లోకాలు ఉన్నాయి. మొదటి అధ్యాయంలో మొదటి శ్లోకం " ధర్మ క్షేత్రే కురు క్షేత్రే సమవేతా యుయుత్సవః / మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ " అంటూ ధృతరాష్ట్రుడు సంజయుని ప్రశ్నించడంతో ప్రారంభమైన భగవద్గీత.. 18 వ అధ్యాయమైన మోక్ష సన్యాస యోగంలో సంజయుడు ధృతరాష్ట్రునికి చెప్పిన " యత్ర యోగీశ్వర కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః / తత్ర శ్రీ ర్విజయో భూతిః ధృువానీతిర్మతిర్మమ " అనే సమాధానంతో ముగుస్తుంది. శ్రీకృష్ణుని గీతోపదేశం..శ్రీకృష్ణుని విశ్వరూప సందర్శన భాగ్యంతో అహంకార మమకారాలు తొలగిన అర్జునుడు ధర్మాన్ని చెరబట్టిన.. అధర్మానికి అండగా నిలిచిన కౌరవ మూకను చీల్చి చెండాడి విజయుడనే పేరును సార్థకం చేసుకున్నాడు. భగవంతుని సర్వాధిపత్యాన్ని..సర్వ వ్యాపకత్వాన్ని భగవద్గీత ఋజువు చేసింది.



భగవద్గీతను మన దేశంలో లౌకిక ప్రభుత్వాలు..పాలకులు మత గ్రంథమనే సాకుతో పక్కన పెట్టేసారు. భగవద్గీత ప్రాముఖ్యతను గుర్తించిన పలు దేశాలు దానిని విద్యార్థులకు తప్పనిసరి అధ్యయన అంశంగా చేసినట్లు పత్రికల కథనాలు వెల్లడిస్తున్నాయి. మన దేశంలో కూడా అటువంటి సానుకూల వాతావరణం ఏర్పడాలని కోరుకుందాం. మహాత్మా గాంధీ వంటి వారిపై భగవద్గీత ప్రభావం అమితం. తనకు ఏ చిక్కు సమస్య ఎదురైనా దాని పరిష్కార మార్గం భగవద్గీతలో లభించేదని గాంధీజీ చాటారు. ప్రముఖ గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు భగవద్గీతలోని 200 శ్లోకాలను ఎంచుకొని వాటిని అద్భుతంగా గానం చేసారు. ఒకప్పుడు ఆలయాలలో భగవద్గీత క్యాసెట్ పెట్టి వినిపించేవారు. అయితే నేడు ఎవరైనా చనిపోతే దానికి గుర్తుగా ఆ శ్లోకాలు వినిపిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. భగవద్గీత చనిపోయిన వారి కోసం




కాదు..బ్రతికున్న వారిని బాగు చేయడం కోసం అని గ్రహించాలి. భగవద్గీతలోని ఒక్క శ్లోకాన్నైనా శ్రద్ధతో పఠించినా. మననం చేసినా పాపాలు తొలగి పుణ్యం లభిస్తుంది. జ్ఞాన గంగయైన భగవద్గీతను తనివితీరా గ్రోలుదాం. శ్రీకృష్ణ పరమాత్మ దివ్యానుగ్రహానికి పాత్రులమవుదాం.

**(ఎం వి ఎస్ శాస్త్రి ఒంగోలు సెల్ 9948409528).**

# శీలంవారిపల్లిలో మాలధారణ స్వాములకు బిక్ష వసతి





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 30**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో ఆదివారం భక్తి, సేవా కార్యక్రమాలతో సందడిగా మారింది. గ్రామానికి చెందిన మాలధారణ స్వామి తీకెనం బాబురావు అయ్యప్ప స్వామి సేవలో భాగంగా కోదండరామస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు, గ్రామస్తులకు బిక్ష వసతి కల్పించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, యన్ సి మాలకొండయ్య, కదిరి రమణయ్య, కామనబోయిన వెంకటస్వామి, కోనంగి వెంకటకొండయ్య, రేనాటి వెంకటేశ్వర్లు,షేక్ ఖాజా, స్థానిక భక్తులు, గ్రామస్తులు అందరూ కలిసి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 30**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు స్వామివారికి అభిషేకం, మహా నివేదన గోపూజ కార్యక్రమాలను అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షించారు ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం గోపూజ మహా నైవేద్యం కార్యక్రమాలను భజంత్రీల మేళ తాళాల నడుమ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలల అలంకరణతో అలంకరించారు గోపూజ కార్యక్రమం అలాగే భజంత్రీల మేళ తాళాలతో పొంగలిని మహా నైవేద్యంగా గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో గోత్ర నామాలతో భక్తులను ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వరకు పోలీస్ యాక్ట్ పొడిగింపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 30**

శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా, ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో డిసెంబర్ 01 నుండి 31వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఒంగోలు డీఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలవ్యవధిలో ప్రజా సంఘాలు, కార్మిక యూనియన్లు, రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ధర్నాలు నిర్వహించకూడదని డిఎస్పీ స్పష్టం చేశారు. ఏదైనా కార్యాచరణ నిర్వహించాలనుకుంటే, సంబంధిత పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.




# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల విజేతలకు ఘన సన్మానం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 30**

69వ స్కూల్ గేమ్స్ కరాటే పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగిన ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆదివారం ఒంగోలు హైదర్ క్లబ్ ఆవరణలో సిద్ధార్థ కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి ( కోచ్) నల్లూరి మోహన్రావు ఆధ్వర్యంలో అభినందనల కార్యక్రమం నిర్వహించారు. పి. యోగేంద్ర రెడ్డి మైనస్ 35 అండర్ 17 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. టి. యశ్వంత్ మైనస్ 40 అండర్ 17 విభాగంలో సిల్వర్. పి శ్రీనివాస్ మైనస్ 70 అండర్ 17 విభాగంలో సిల్వర్ .ఎం. నిఖిల్ సాయి మైనస్ 45 అండర్ 17 విభాగంలో సిల్వర్. వి శ్రావణ సంధ్య మైనస్ 45 అండర్ 14 విభాగములో బ్రాంజ్ మెటల్ కైవసం చేసుకుని ప్రకాశం జిల్లా సిద్ధార్థ కరాటే అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటారు. గెలుపొందిన విజేతలకు సిద్ధార్థ కరాటే అకాడమీ అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గుండవరపు రాఘవ, ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, సిద్ధార్థ కరాటే అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు, కరాటే కోచ్ వి. వెంకటేశ్వర్లు కరాటే పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సిద్ధార్థ కరెంట్ అసోసియేషన్ అకాడమీ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో శిక్షణ పొంది రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర కరాటే పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని మన జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు. న పతిభ విద్యాసంస్థల విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ కరాటే స్టేట్ పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగినకరాటే పోటీలలో పాల్గొని వివిధ విభాగాలు ప్రతిభ చూపి మెడల్స్ గెలుపొందారు.

# విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 30**

కనిగిరి నియోజకవర్గం స్థాయి ఎన్ఎంఎమ్మెస్ నమూనా టాలెంట్ ప్రతిభా పరీక్షల కార్యక్రమంలో పాల్గొన్న పొదిలి హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ ఎం కరీముల్లా బేగ్ ను మార్కాపురం, కనిగిరి డిప్యూటీ డిఇఓ ఎం శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గంలోని విద్యాశాఖ అధికారులు నారాయణరెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసులు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి తదితరులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో తప్పనిసరిగా పోటీతత్వం అలవర్చుకోవాలని ఆయన అన్నారు.




కార్యక్రమంలో వివిధ మండలాల చెందిన ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వేళ తగిన జాగ్రత్తలు పాటించాలి

## - ప్రజలకు విద్యుత్ శాఖ ఎస్ ఈ కె వెంకటేశ్వర్లు సూచన

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 30**

దిత్వా తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా. వేంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వచ్చే 3 రోజుల పాటు సిబ్బంది ఎవరికి సెలవలు లేవు అని అందరూ వారి వారి ప్రధాన కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటు లో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు, ప్రజలందరూ వర్షాలు , గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదని, రైతులందరూ వారి



విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరారు. ముఖ్యంగా స్టార్టర్లు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని, ప్రజలు ఎవరు వర్షం , గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదని తెలిపారు. తడి చేతులతో స్విచ్ బోర్డ్ లు, ఫ్యూజ్ లు తాకరాదని, గృహిణులు అందరూ తడి బట్టలను ముఖ్యంగా సర్వీస్ వైర్లు, జిఐ వైర్ మీద వేయరాదని సూచించారు. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన ,స్తంభాలు విరిగి పడిన వెంటనే కంట్రోల్ రూమ్ 9440817491 కి ఫోన్ చేసి తెలపాలని లేదా సంబంధిత లైను మెన్ కి గాని సంబంధిత సబ్ స్టేషన్ కి గాని వెంటనే తెలియపరచాలని కోరారు. ఇతర వివరాలకు ఎస్.ఈ కార్యాలయం కంట్రోల్ రూమ్ 9440817491/08592233248 ఫోన్లను సంప్రదించాలని తెలిపారు.

# కన్యాశుల్కం నాటకంలోని పాత్రల మాటలు తెలుగు వారి నోట పలుకు బడులై నిలిచే ఉన్నాయి –కె తిరుపతి రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

గిద్దలూరు శాఖా గ్రంథాలయములో ఆదివారం నాడు కవి గురజాడ వెంకట అప్పారావు 110 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు- శ్రీ స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు క. తిరుపతి రెడ్డి పాల్గొని గురజాడ వెంకటరఅప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకంలో నీ పాత్రలు ఆమాటలు తెలుగువారి నోట పలుకు బడులై నిలిచే ఉన్నాయన్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తనదేశభక్తి గీతంలోసమాజానికి నీతిని ప్రబోధించారన్నారు. పుత్తడిబొమ్మ పూర్ణమ్మ దిద్దు బాటు వంటి రచనలు ఆయన చేశారన్నారు .వారి రచనలు సమాజాన్ని మేల్కొల్పాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి రామిరెడ్డి ప్రధానకార్యదర్శి జి కిషోర్ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత ఉద్యోగులు డి.నారాయణ రెడ్డి డి.ముసల్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# ముత్తుములను సన్మానిచ్చిన తురిమెల్ల టిడిపి నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

మార్కాపురం జిల్లా కేంద్రం గా ప్రకటించిన సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని తురిమెళ్ళ టీడీపీ నాయకులు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే కృషి తో గిద్దలూరు నియోజకవర్గం మార్కాపురం రెవిన్యూ డివిషన్ లో కొనసాగెల చేసినా సందర్భంగా మా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు తురిమెళ్ళ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మారాజు గురువారెడ్డి , తమ్మినేని నారాయణ రెడ్డి , తెలుగుదేశం బూత్ ఇంచార్జిలు దొరిసెల గోపాల్ రెడ్డి , ఎడవల్లి ఆదినారాయణ , ఉప సర్పంచ్ ఏల%ళి% వెంకటేశ్వర్లు , చెన్నకేశవుల వెంకటేశ్వర్లు కండక్టర్, సంగతాల నాగేశ్వరరావు ఎండిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య వరప్రసాధిని ముఖ్యమంత్రి సహాయనిది

## గిద్దలూరు నియోజకవర్గంలోని 63 మందికి రూ. 43,80,714-00 లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ -ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 63 మందికీ 11వ విడతగా మంజూరు అయిన, రూ,43,80,714/-ల ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 710 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 6,28,25,619 /- లు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 11న శ్రీ వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థుల గెట్ టు గెదర్

**2019 నుంచి సేవాకార్యక్రమాలు**

**గెట్ టూ గెదర్ కు ముందునుంచే సేవాకార్యక్రమాలు**





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

శ్రీ వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు 2026 జనవరి 11న శారద ఫంక్షన్ హాల్ యందు గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల అధికార ప్రతినిధి తులసిబాబు తెలిపారు . గెట్ టుగెదర్ కార్యక్రమం ప్రతి ఏడాది నిర్వహించనున్నట్లే సేవా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగానే పి ఆర్ కాలనీ లోని సంజీవని వృద్ధాశ్రమమునకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం, ఆదివారం చేశామన్నారు, చెట్లు నాటే కార్యక్రమము చేపట్టామన్నారు మానసిక వికలాంగుల స్కూలుకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశామన్నారు చెట్లు 200 కేజీలు బియ్యము, 50 కిలోల కందిపప్పు, నిత్యవసర సరుకులు వారికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కేపీ కాశయ్య సూర్య సుబ్బరాయుడు దర్శి సుబ్బారావు సేవా కర్త హబీబ్ ఖాన్ ప్రసాద్ టీచర్ సునీల్ బాబ మిత్రులు పాల్గొన్నారు. మా 83 85 88 బ్యాచి ముందు ముందు అనేక సేవా కార్యక్రమములు నిర్వహించి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని మా గ్రూపు సంకల్పం అన్నారు 2026 జనవరి 11న మా గ్రూపు మిత్రుడు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆయన చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుందన్నారు. జనవరి 9న గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేస్తామన్నారు. గెట్ టుగెదర్ సందర్భంగా ఆనవాయిదిగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం మా ఉద్దేశ్యమన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ గా షేక్.మహబూబ్ వలి

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ నవంబర్ 30**

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ గా షేక్ మహబూబ్ వలి ని నియమిస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా ప్రకటించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి పార్టీ నాయకులు మాట్లాడారు. ఏఐటిసి ముఖ్య కార్యదర్శి నదీము జావేద్ ఆదేశిల మేరకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రకటించారు. ఈ సందర్భంగా వలీ మాట్లాడుతూ తర్లుపాడు, మార్కాపురం మండలాల్లో పార్టీ అభివృద్ధికి గుర్తింపుగా ఈ అవకాశం కల్పించారన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా పెద్దారివీడు, త్రిపురాంతకం మండలాల పరిశీలకులుగా ఉన్నానని చెప్పారు. ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని, తలవంతుగా పార్టీ అభివృద్ధి గురిచేస్తానని చెప్పారు.




# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*రైతుల ఇంటింటికి నాయకుల సందడి*





**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 30**

పుల్లల చెరువు మండలం మర్రివేముల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమం ఆదివారంపండగా వాతావరణం ఏర్పడింది. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంచిన నాయకులు.రైతులకు అమలు చేస్తున్న పథకాలను వివరిం చారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ స్వ ర్ణాంధ్ర-2047 సాధనలో రైతు తలసరి ఆదాయం 55 లక్షలు లక్ష్యంగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికా రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. రచ్చబండ వద్ద ఎరిక్షన్ బాబు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు అందించే ఐదు కార్యాచరణ విధానాలు, ఫార్మర్ యాప్ వినియోగం, వ్యవ సాయ యాంత్రీకరణ సర్వే, మట్టి నమూనాలు పత్రాలు పంపిణీ తదితర అంశాలపై వివరించారు. రైతుల పంట సమస్యలు, నీటి కొరత, ఎరువుల దొరక్కపోవడం, కనీస మద్దతు ధరపై స్పష్టంగా చర్చించారు.రైతు బతికితేనే గ్రామం బతుకుతుంది రైతుల కోసం కూటమి ఏం చేయాలో అంతా చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటలపై తాజా మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటబీమా వివరాలు రైతులకు వివరించారు.గ్రామంలో భారీగా రైతులు పాల్గొనడంతో కార్యక్రమం హోరెత్తింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, సర్పంచ్, పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు, యర్రగొండ పాళెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, జనసేన అధ్యక్షులు కొఠారి అచ్చయ్య, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, గజవల్లి భాస్కర్ రావు, లక్ష్మణ్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

*7 బ్లాక్‌లో కోటి సంతకాలు కార్యక్రమం*

*పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా.జంకె వెంకట రెడ్డి*





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 30**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా,ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 7 వ బ్లాక్ లో గొల్లగడ్డ పెద్ద మసీదు కంభం సెంటర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకే వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం, ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో 7 వ బ్లాక్ ఇంచార్జ్, కొత్త కృష్ణ, అధ్యక్షులు ఆకుల ప్రసాద్, టౌన్ అధ్యక్షులు షైక్ సలీమ్, గోలమారి శ్రీనివాసరెడ్డి, సత్యం రెడ్డి, బాపన్ రెడ్డి, బాలామురళీకృష్ణ,పిల్ప యాదవ్, సిరజ్, కరీముల్లా,చాటకొండ చంద్ర, నాగరాజు, షాంశీర్ అలీ బేగ్, బద్రీనాథ్, ముక్తారెడ్డి, మార్కాపురం వైఎస్ఆర్సిపి టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ రఫీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఆకట్టుకుంటున్న గ్రంథాలయం

**- డిప్యూటీ డిఈఓ ఎం శ్రీనివాసులరెడ్డి**

**- ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మిని అభినందించిన డిప్యూటీ డిఈఓ**





**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 30**

పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్మించిన గ్రంథాలయం ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టు ఉంటుందని డిప్యూటీ డిఇఓ ఎం శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆదివారం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయులు కలవ విజయలక్ష్మిని అభినందించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వివిధ పుస్తకాలను పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పీఎంశ్రీలో పాఠశాలల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. డిసెంబర్ 5న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వీరంరెడ్డి నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కలవ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మి, నాగమణి, సాయిలక్ష్మి, యాలం శ్రీను, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 30**

దిత్వ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పలు శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తాయన్న తుఫాన్ వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదని, ప్రజలు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగల కు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా పిల్లలను, పశువుల కాపరులు, రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ తీగ ల వద్ద ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఒంగోలు నగరంలో పోతురాజు కాలవ వెంట నివసించే ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ కార్యాలయంలో ప్రతినిధులు లేక మునిసిపల్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు తెలియజేసారు. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎమర్జెన్సీ కాల్ సెంటర్ 08592 227766 నెంబర్ ను ఏర్పాటు చేశారని, ఏదైనా సహాయం కావాలంటే మునిసిపల్ కార్యాలయంలో సిబ్బందికి తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటారని , సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి కూడా తీసుకురావాలని ఎమ్మెల్యే జనార్దన్ తెలియజేశారు.

# నేడు కే. అక్క పల్లెకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 9 గంటల నుంచి**

**సాయంత్రం 6 గంటల వరకు సరఫరా నిలిపివేత**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 30**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని కే. అక్కపల్లి గ్రామానికి డిసెంబర్ ఒకటవ తేదీ సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ 11 ద్వారా మండలంలో జరుగుతున్న కొత్త లైన్లు ఏర్పాట్ల లో భాగంగా డిసెంబర్ ఒకటవ తేదీన కే అక్కపల్లి గ్రామంలో కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఆ కారణంగా ఆ గ్రామానికి డిసెంబర్ ఒకటి సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన అన్నారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# దిత్వా తుఫాన్ తస్మాత్ జాగ్రత్త

**నియోజకవర్గ ప్రజలకు వినతి**

**ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**

**గిద్దలూరు, పెన్ పవర్ నవంబర్ 30**

గిద్దలూరు నియోజకవర్గంలో దిత్వ తుఫాను ఎదుర్కొనేందుకు అధికారి యంత్రాంగం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం తెలియజేశారు. గత మొంథా తుఫాను అధికారుల సహాయంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు తుఫాన్ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# మోడేకుర్రు - పుల్లేట్టుకుర్రు రహదారి అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు30:**మోడేకుర్రు మెయిన్ రోడ్ నుండి సంజీవ్ నగర్ మీదుగా పుల్లేట్టుకుర్రు గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో నూతన రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు కావడం స్థానికులకు శుభవార్తగా మారింది. కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ నిధులు శాంక్షన్ చేయబడినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత మోడేకుర్రు - పుల్లేట్టుకుర్రు మధ్య ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, గ్రామాల మధ్య రవాణా వ్యవస్థ కూడా సులువుగా మారనున్నది. ప్రత్యేకించి విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఇదే రహదారి మార్గంలో శిధిలావస్థలో ఉన్న పంటకాలువ తూరలు రైతులకు పెద్ద సమస్యగా మారగా, ఈ విషయం పై గ్రామ సర్పంచ్ కూడుపూడి రామలక్ష్మి (వెంకటేశ్వర్లు) తక్షణం స్పందించారు. సంబంధిత అధికారులతో కాంట్రాక్టర్‌తో సమావేశమై పంటకాలువల పాత, దెబ్బతిన్న తూరలను తొలగించి, అధికారుల అనుమతితో పూర్తిగా కొత్త నూతన తూరలను ఏర్పాటు చేయించే చర్యలు చేపట్టారు.
పంటకాలువ తూరల మార్పిడి పనులు పూర్తికావడంతో పంటలకు నీటివసతి మరింత సాఫీగా అందే పరిస్థితి ఏర్పడుతుందని, భవిష్యత్తులో వ్యవసాయానికి ఇది ఎంతో ఉపయుక్తం కానున్నదని రైతులు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, సర్పంచ్ చూపుతున్న దృష్టిని ప్రశంసిస్తూ, స్థానిక ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# లింగంపేట వాంబే గృహాల కాలనీ లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పర్యటన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,30:** స్థానిక 39వ డివిజన్ లింగంపేట వాంబే గృహాల వద్ద సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదివారం పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలతో వాంబే గృహాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం మేరకు ఆయన డివిజన్ ఇన్‌ఛార్జ్ యాళ్ల ప్రదీప్, టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. నీటి అవసరాలకు ఇబ్బందులుపడుతున్న కారణంగా వెంటనే అంచనాలు తయారు చేసి నూతనంగా మోటారు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వాంబే గృహాల్లోని బ్లాకుల్లో సెప్టిక్ ట్యాంకుల, డ్రైనేజీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆదేశించారు. లింగంపేట 1వ వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు త్వరి తగతిన పూర్తి చేయాలన్నారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డు లు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా కూటమి ప్రభుత్వ పరిష్కారిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# కొత్తపల్లిప్రాంతంలోగృహాలకుస్థలాలు ఇవ్వండి

-ఐ.టి.డి.ఏ.పి.ఓ.సంబంధిత అధికారులకు తీర్మానం అందజేత
-ఐ.టి.డి.ఏ.పి.ఓ.కుకృతజ్ఞతలుతెలిపిన వడ్డిగూడెం గ్రామస్థులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.30:**పోలవరం ప్రాజెక్టుకారణంగా సర్వంకోల్పోతున్న వడ్డిగూడెం గ్రామస్థులనిర్వాసితుల గ్రామాలను సురక్షితమైన ప్రదేశాలకుతరలించడంలోభాగంగా
యాదవోలు,కొత్తపల్లి ప్రదేశాలకుప్రజలనుసందర్శనకుపంపించి,గృహాలునిర్మాణంకొరకు భూమిను సంబందిత అధికారులుద్వారా చూపించడం జరిగింది.యాదవోలు ప్రాంతంలోత్రాగునీరుఅనుకూలంగాలేనికారణంగా ఆప్రాంతాన్ని తిరస్కరించుతూ కొత్తపల్లి ప్రాంతంలో సుమారు వందఎకరాలభూమిలోత్రాగునీరుఅరవైఅడుగులు నుండిఎనబైఅడుగుల లోతుభూగర్భజలాలో మంచిత్రాగు నీరుపడుతుంది. కొత్తపల్లి,నుండి రాజమహేంద్రవరంకు ముపైకిలోమీటర్లు దూరంఉంటుంది.గోకవరానికి ఐదు కిలోమీటర్లు దూరం ఉండడం ప్రజలందరికీ అనుకూలం గాఉంటుందని, సుమారుఎనబైశాంతంప్రజలు సంతకాల సేకరణ ద్వారాఆమోదం తెలుపుతూ ప్రభుత్వఅధికారులకు వి.ఆర్.ఓ ద్వారాతీర్మానంచేసిఆదివారం చింతూరు ఐ.టి.డి.ఏ.పి.ఓ.ఆదేశాలమేరకు
సంబందితఅధికారు లకుతీర్మానాన్ని అందజేయడంజరిగింది.అదేవిధంగా
ఈరోజువీడియో కాన్ఫరెన్స్,ద్వారా గ్రామ నిర్వాసితులతో ఐ.టి.డి.ఏ.పిఓ,మాట్లాడారు.కొత్త ప్రాంతంలోదేవాలయా లు,పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు,గ్రామ ప్రజలకు అన్నిసదుపాయాల తోపాటు స్మశానవాటికలు కూడా నిర్మించుతామని, తెలిపారు.వడ్డిగూడెం గ్రామప్రజలు ఐ.టి.డి.ఏ.పిఓకు కృతజ్ఞతలుతెలిపారు.



**పెన్ పవర్ నవంబర్ 30:** ఈ రోజు నల్లజర్ల మండలం ముసళ్ళగుంట గ్రామం లో కోట చినసుబ్బారావు గారు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు
వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ దొడ్డిగర్ల సువర్ణరాజుగారు సారధ్యంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ అచ్యుత సత్యనారాయణ గారు, నల్లజర్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు శ్రీ చోడసాని బాపిరాజు గారు, ముసళ్ళగుంట జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దగాని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మూడు రైస్ ప్యాకెట్స్, అయిల్ పేకిట్స్,కూరగాయలు, కందిపప్పు, పంచదార అందించడం జరిగింది.
తరువాత జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సువర్ణరాజు గారు మాట్లాడుతూ జనసేన పార్టీ మీకు ఎప్పుడు తోడుగా ఉంటాదని,మీకు ఏకష్టం వచ్చినా మీకు అందుబాటు లో ఉంటామని భవిష్యత్తులో మీ ఇద్దరి అబ్బాయిల చదువు విషయం లో మా కళాశాల ద్వారా తప్పనిసరిగా సహాయం చేస్తామని అభయం ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నల్లజర్ల జనసేన పార్టీ మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు గారు, చీపురుగూడెం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గుండాబత్తుల వరుణ్ కుమార్ గారు, సింగరాజుపాలెం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు దొండపాటి బాబు గారు, ప్రకాశరావుపాలెం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రాచమల్ల నాగరాజు గారు, తలంశెట్టి శ్రీనివాస్ గారు, మొగల శివ గారు, నిట్టా జనార్ధన్ గారు, దగాని రాంబాబు గారు, నాయుడు మహేష్ గారు, జాను గారు జాన్ గారు,అశోక్ గారు, వంశీకృష్ణ గారు, అనిరుద్ గారు, అభిరామ్ గారు, జనసేన నాయకులు, జన సైనికులు, పాల్గొన్నారు

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన స్నేహితులు



**అంబాజీపేట పెన్ పవర్ నవంబర్ 30:** పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థు లు తమ స్నేహాన్ని చాటుకున్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో 2002-03 10వ తరగతి విద్యార్థులు అందరూ చిన్ననాటి జ్ఞాపకాలను మరిచిపోకుండా ఎప్పటికప్పుడు అందరితో మేకమవుతున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో పోతవరం గ్రామానికి చెందిన మాత రాంబాబు కాలికి గాయం అయ్యింది. దీంతో పదవ తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి స్నేహితు డు రాంబాబుకు వైద్య ఖర్చులు నిమిత్తం రూ. 30 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అతని ఇంటి వద్ద అందజేశారు. దీంతో రాంబాబు స్నేహితులు చేసిన సహాయం మరువలేనిదని ఎప్పుడూ మనమందరం ఇలాగే కలిసి ఉందాం అని అన్నారు. ఇదేవిధంగా గతంలో అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడు కు ఆర్థిక సాయంఅందచేసారు. రాంబాబు కుటుంబ సభ్యులు గ్రామస్తులు రాంబాబు మిత్రబృందాన్ని అభినందించారు

# సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు పలు అంశాలపై ప్రత్యేక శిక్షణ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 30:**తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు, ఆదివారం రాజమహేంద్రవరం పరిధి లోని వివిధ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సత్ప్రవర్తన, కెరీర్ గైడెన్స్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో సంక్షేమ వసతి గృహాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని, ప్రసిద్ధ వైద్యులు, నిపుణులను ఆహ్వానించి, వారి అనుభవాలను, మార్గదర్శక సూత్రాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడం, సంస్కార వంతమైన ప్రవర్తనను అలవర్చడం, భవిష్యత్తు లక్ష్యాలపట్ల స్పష్టత కల్పించడం, ఉన్నత విద్య - ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచడమని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిఫీ ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం వై-జంక్షన్ హాస్టల్స్ సముదాయాన్ని సందర్శించి, విద్యార్థులతో ముఖాముఖిగా చర్చిస్తూ మార్గనిర్దేశం అందించారు.
ఈ కార్యక్రమంలో ఏబిసి డబ్ల్యూవో ముత్యాల సుబ్బారావు, హెచ్‌డబ్ల్యూవో లు అబ్దుల్ సుకూర్, వై. శ్రీనివాస్, కె. సుందరమ్మ, వైద్యులు, అధ్యాపకులు, వసతి గృహాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం.



**-తుమ్మలపల్లి రమేష్.**

**కిర్లంపూడి, పెన్ పవర్,నవంబర్ 30:** ఏసుక్రీస్తు బోధనలో ఎంతో ఆచరణీయమని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి యేసు రక్షణ మందిరం పాస్టర్ విజయ్ కుమార్, పలువురు సంఘస్తులు ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రమేష్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డిసెంబర్ నెల అంతా క్రైస్తవులకు ఎంతో పవిత్ర మాసం అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు దాడి చినబుజ్జిని పాస్టర్ విజయకుమార్ పలువురు సంఘస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, చిక్కాల కల్కిభగవాన్, నాగబోయిన శివ,బొండా నందిబాబు,బొండా రమణ,లంక సత్యనారాయణ, నూకల సాయికుమార్,లతోపాటు సలగాల చక్రధర, జెడ్డా నాని బోదుపు శ్రీను సలగాల సతీష్, అత్తమూరు నూకరాజు,ఆకుముత్తు చందు పలువురు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# రాజానగరంలో అక్రమ గ్రావెల్ మట్టి..



**కూటమి నాయకుల దందా ..**

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 30:** రాజానగరం నియోజకవర్గంలో అక్రమంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ ఎక్కడైనా మట్టి గ్రావెల్ పర్మిషన్ లేకుండా తవ్వకాలు జరిపితే సమాచారం ఇవ్వాలని మీడియా పూర్వకంగా తెలియజేసిన అక్రమంగా కొంతమంది కూటమి నాయకులు ఈ దందా కొనసాగిస్తున్నారు. కొంతమంది రాత్రి పగలు తేడా లేకుండా ఎమ్మెల్యే పేరు చెప్పి దందా కొనసాగించడం మరీ ముఖ్యంగా మాకు అన్ని పరిమిషన్స్ ఉన్నాయని చెప్పుకుంటూ ఇదంతా కొనసాగిస్తున్నారు. దీనిపై రెవెన్యూ మైండ్స్ అధికారులు దృష్టిపెట్టి పకృతిని కాపాడాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# పెంచలయ్యపైజరిగినహత్యను ఖండిస్తూనిరసన - సి.పి.ఎం.మండలకమిటీనాయకులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్. 30:**మండలంలోని రేఖపల్లి,సిపిఎం,స్థూపంవద్దఆదివారం సి.పి.ఎం.మండల కమిటీఆధ్వర్యంలో నెల్లూరులో ప్రజానాట్యమండలి కళాకారుడుపెంచలయ్యపై జరిగినహత్యను ఖండిస్తూ గంటపాటునిరసన కార్యక్రమంచేపట్టారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయంచిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మాట్లాడుతూఈనెల 28వ.తేదీన నెల్లూరు పట్నంలోప్రజాకళాకారుడు,నెల్లూరు రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్యను,గంజాయిదుండగులు అతిదారుణం గాకత్తులతో దాడి చేసి చంపిన ఘటనను ప్రజానాట్య మండలి,వి.ఆర్.పురంమండలకమిటీ తీవ్రంగా ఖండిస్తోందని,కళారూపాలతోప్రజలను.చైతన్యంచేస్తూసంఘ విద్రోహశక్తులకు ఎదురునిలబడి పోరాడిప్రాణాలర్పించిన పెంచలయ్య మృతి,ప్రజానాట్య మండలికి తీరని లోటని,హత్యలు చేస్తున్న సంఘ విద్రోహశక్తులను కట్టడిచేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతు న్నాయని,ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని పెంచల య్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మండల కమిటీ సభ్యులు పంకుసత్తిబాబు, మండపంకుసత్తిబాబు,పూనెంప్రదీప్ కుమార్,సిరపు తాతబాబు,గొంది దారయ్య,సిపిఎం రేఖపల్లి శాఖ సెక్రెటరీ వేటగాని సూరిబాబు,ప్రజానాట్యమండలి జిల్లాసభ్యులు సి.హెచ్.సుబ్బారావు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బీసీ ఉద్యోగుల సంఘం కొత్త కార్యవర్గాన్ని ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు పరిచయం





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 30:**బీసీ ఉద్యోగుల సంక్షేమం, సంఘ బలోపేతం లక్ష్యంగా కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం ఆధ్వర్యంలో కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కి ఆదివారం పరిచయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, కాకినాడ నగర అధ్యక్షులు కడలి నాగరాజులను ఎమ్మెల్యే కొండబాబు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు బీసీ ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటానని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేశామని తెలిపారు. డిసెంబర్ 20న జరగబోయే బీసీ ఉద్యోగుల మహాసభలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అద్దంకి వెంకన్నబాబు, గంటి రాధాకృష్ణ, వాసంశెట్టి చక్రపాణి, కాకినాడ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగాడి రాజసింహ వర్మ, రాపర్తి శ్రీనివాస్, డి. ఏడు కొండలు, చిట్టిబాబు, ఈగల శ్రీను, వనుము శ్రీనివాస్, మల్లాడి గంగాధర్ వర్మ, వాసంశెట్టి కృష్ణమూర్తి, నరసింహమూర్తి, ములంపాక శ్రీనివాసరావు, కోలాటి అచ్యుత రామరాజు, సీరం సత్యనారాయణ, నాగిడి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి అనుబంధ విభాగాలకు జిల్లా అధ్యక్షులు నియామకం

బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 30:**భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగాలైన మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, బి సి మోర్చా, ఎస్ సి మోర్చా, మైనారిటీ మోర్చాల జిల్లా అధ్యక్షుల నియామకం చేసామని బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తెలిపారు. భారతీయ జనతా పార్టీ ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి ఎక్కువ మంది పార్టీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా తయారు చేయడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని మండలాలలో పార్టీ క్యాడర్ తో కలిసి పర్యటిస్తూన్నమన్నారు. గ్రామాలలో ప్రజాదరణ, జాతీయ భావజాలాన్ని కలిగిన వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానిస్తు న్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ముందుగా 5 మోర్చాలకు సంబంధించి జిల్లా అధ్యక్షులను నియమించామన్నారు. మిగిలిన రెండు మోర్చాల అధ్యక్షులను త్వరలో నియమిస్తానన్నారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు గా పాలడుగుల శ్రీవిద్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గా పేపకాయల కాశీ, బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గా మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు గా తగరం సురేష్ బాబు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా రాజేష్ కుమార్ జైన్ లను నియమిం చమన్నారు. పార్టీ మోర్చాలకు సంబంధించిన జిల్లా అధ్యక్షులు జిల్లాలో పర్యటనలు చేసి వారి మోర్చాలకు సంబంధించిన కమిటీలను నియమించి క్షేత్ర స్థాయిలో పార్టీ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయాలన్నారు.ం

# ఏఎస్ఓ జోడాల వెంకట్ చొరవతో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 30:**ఏఎస్ఓ జోడాల వెంకట్ ఆధ్వర్యంలో పెద్దేవం గ్రామానికి చెందిన జవ్వాది గంగా భవానికి ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం జోడాల వెంకటేశ్వరరావు వాట్సాప్ స్టేటస్ ద్వారా తెలుసుకొని లేఖరి రవి కృష్ణ 2 వేలు, జొన్నకూటి సుధాకర్ 1000 రూపాయలు, నాగాంజనేయులు 1000 రూపాయలు ఇచ్చారు. అదేవిధంగా స్నేహితులు తదితరులు అందించిన మొత్తం 11,500 రూపాయలను రాజమండ్రి విజయ హాస్పిటల్లో కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోడాల వెంకట్, రమాదేవి దంపతులు, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రత్తిపాటి నాగరాజు, కిషోర్ లు పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





130 మందికి వైద్య సేవలు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 30:**రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో సిరిగిందలపాడు లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు , డాక్టర్ పోతుల రామారావు , డాక్టర్ దాసరి ఉమా మహేష్ పాల్గొని సుమార130 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.అవసరం అయిన వారికి 55 మందికి రక్తపరీక్షలు,8 మందికి థైరాయిడ్ పరీక్షలు 3
ఇ.సి.జి లు ,ఒక్కరికీ
ఎక్స్ రే , 8
,మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. .రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మీషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయానందా కోరారు..రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్యశిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంధి , రామక్రిష్ణ మిషన్ వైద్య సేవల సమన్వయ కర్త కానుమొను శ్రీనివాస్,వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.

# రైతులు కోతలు వాయిదా వేసుకోండి



జగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30:** దిత్వా తుఫాను వల్ల వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని జగ్గంపేట వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం సూచించారు. ఆదివారం ఆయన జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో రైతులను కలిసి తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇప్పటివరకు తొలకరిలో వేసిన 10,230 ఎకరాలకు గాను 7270 ఎకరాల వరకు కోతలు అయ్యాయన్నారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు అధికంగా ఉంటాయని రైతులు కోతలు, ఆకుమళ్లు తయారు చేసుకోవడం వాయిదా వేసుకోవాలని సూచించారు. కళ్లాల్లో ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలన్నారు. ధాన్యం తడిసిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పదవీవిరమణ పొందిన ప్రసాద్ కు ఘన సత్కారం



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 30:** అన్నదేవరపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో పి.ఎస్.హెచ్.ఎం గా పనిచేస్తున్న గెడ్డం దైవ వర కృప ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఇటీవల జూన్ లో జరిగిన బదిలీలలో ఆయన ఉద్యోగోన్నతి మీద ప్రస్తుత పాఠశాలకు రావడం జరిగింది. కార్యక్రమంలో ప్రసాద్ దంపతులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండలానికి చెందిన పలు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆయనను సత్కరించటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు నెహ్రూ, బాలామణి పాఠశాలలో ఆయన చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. కార్యక్రమంలో ఎం.ఆర్.సి సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు జి.రాజారత్నం, కె.ప్రసన్నకుమార్, బి.శంకరరావు, ఈ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సృజనాత్మకతతో ముగిసిన గోదావరి బాలోత్సవం






విజేతలకు బహుమతుల ప్రదానం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,నవంబర్ 30:**అబ్బురపర్చిన చిన్నారుల వివిధ రకాల వేషదారణలు..ఉర్రూతలూగించేలా జానపద నృత్యాలు చిన్నారుల్లో నిబిడీకృతమై శాస్త్ర సాంకేతికపరమైన ప్రయోగాలు, కోలాటాల మధ్య గోదావరి బాలోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. శనివారం ప్రారంభమైన గోదావరి బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు వివిధ రంగాల వారీగా తమలో ఉన్న సృజనాత్మకత ప్రదర్శించారు. ఈ ఉత్సవంలో పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. గోదావరి బాలోత్సవంలో తమ ప్రతిభను చాటు కునేందుకు చిన్నారులు క్లాసికల్ డాన్స్, సైన్సు ప్రయోగాలు, గణిత ఫజిల్స్, జానపద నృత్యాలు, కోలాటం, లఘునాటికలు, జానపద, దేశభక్తి గీతాలాపన, విచిత్ర వేషదారణలు, బుర్రకథలతోపాటు, కార్టూన్లు, మట్టితో బొమ్మలు తయారీ, చిత్రలేఖనం పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో చిన్నారులు, వారి తల్లీదండ్రుల, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనడంతో ఎస్కెవిటి డిగ్రీ కళాశాల ఆవరణ పండగ వాతావరణం మధ్య గోదావరి బాలోత్సవం ఘనంగా ముగిసింది.

విజేతలకు బహుమతుల ప్రదానం

గత రెండు రోజులుగా నిర్వహించిన గోదావరి బాలోత్సవంలో చిన్నారులకు వివిధ రంగాల వారిగా జూనీయర్స్, సీనీయర్స్ విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనీయన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఎల్ఐసి సీనీయర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, ఆపుస్మా జిల్లా కార్యదర్శి పి.కళ్యాణ్ రెడ్డి, ఇండియన్ నేవి కెప్టెన్, ప్రముఖ చిత్రకారులు దామెర్ల రామారావు మనవుడు డెన్నిస్ దామెర్ల, స్వామి యాడ్స్ అధినేత జి. భాస్కర్, అమరావతి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.క్రాంతి కుమార్, గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తులసి, గోదావరి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దాసరి సాయిబాబా, ఎస్టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు కోలా సత్యనారాయణ, తదితరులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనీయర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు, కళారంగాలపట్ల ఆసక్తినీ పెంచు కోవాలన్నారు. అందుకు గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం విద్యతోపాటు, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం ఆర్గనైజర్స్ నవీనకుమారి, ఆనంద్, వినోద్, పట్నాయక్, మురళి, అంజలి, గొల్లపల్లి సత్యనారాయణ, బుద్ధా శ్రీcవాస్, విజరుబాబు, రాజేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత లక్ష్యం-సర్పంచ్ లక్ష్మణరావు



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 30:**చిడిపి గ్రామానికి చెందిన ఎక్కిశెట్టి మోహన్ కు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలు విరిగి, సర్జరీ జరిగింది. మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న అతనికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడమైనదని సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు మాట్లాడుతూ కష్టాల్లోనూ, ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రా రెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతురావు, కొప్పాక వెంకటేశ్వరరావు, సాయన సుబ్బారావు, ప్రత్తిపాటి అబెద్నెగో, ఉండ్రాజవపు బంగారుబాబు తదిరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు ఇరుముళ్ళు



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 30:** గురు స్వామి గురుమూర్తి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముళ్ళు కార్యక్రమం ఘనంగానే నిర్వహించారు. 45 రోజులు కఠిన ఆచార నియమాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన స్వాములు ఆదివారం ఇరుముళ్ళు కార్యక్రమాలు నిర్వహించారు. వై.రామవరం నుండి శబరిమలైకు స్వాములు ప్రయాణమయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మాక్ అసెంబ్లీ హోమ్ మినిస్టర్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల కు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్య క్రమం లో హోమ్ మినిస్టర్ గా బాధ్యతలు నిర్వహించిన గిద్దలూరు మండలం పాముల పల్లె చెందిన శంకరయ్య కుమార్తె రమ్య కనబరచిన ప్రతిభకు గిద్దలూరు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో రమ్య ఇంటికెళ్లి శాలువా తో సన్మానించి స్వీట్ అందించి భవిష్యత్తు లో మరిన్ని ఉత్తమ విషయాల లో గుర్తింపు తెచ్చుకొని తల్లి దండ్రులకు,గిద్దలూరు కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు . ఇదే పోలింగ్ బూత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనసులో మాట(మన్ కీ బాత్) ను వీక్షించారు. ఈ కార్య క్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, ఓ బి సి మోర్చ మాజీ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఓ బి సి మోర్చ మాజీ ఉపాధ్యక్షులు కె ప్రవీణ్ కుమార్,కొప్పుల నర్సింహులు,జనార్ధన్,భూపాల్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 30:**

దిత్వా తుఫాను తీవ్రత మరింత పెరిగింది. వాతావరణశాఖ నెల్లూరు జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లుగానే, కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి జల్లులు కురుస్తున్నాయి. అనకా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది, వాతావరణం కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది అని అన్నారు. ఈ సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి, అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటికి రావద్దు అని తెలిపారు. ఇక అధికారులందరూ మరింత అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలి అని అన్నారు. మున్సిపల్, పోలీసు, విద్యుత్ శాఖల సిబ్బంది రాత్రింబవళ్లు అలర్ట్ గా ఉండాలి. తుఫాను ప్రభావం తగ్గేదాకా ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు. అత్యవసర సేవలకు అంతరాయం లేకుండా చూడడంతోపాటు నిత్యవసర వస్తువులన్నీ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రజలకు అవసరమైన సందర్భంలో తోడుగా ఉండాలని, ఇబ్బందికర పరిస్థితులు ఉన్నచోట్ల సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు కోరారు.

## మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### దిత్వా తుఫాన్ విపత్తులను ఎదుర్కోవడానికి సిద్ధం

**కమిషనర్ డి.వి.ఎస్ నారాయణరావు**

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 30**

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో దిత్వా తుఫాన్ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైందని కమిషనర్ నారాయణరావు తెలిపారు. మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెం: 08596 222924ను ఏర్పాటు చేశామని తెలిపారు.అలాగే చెరువు కట్ట, అలుగు, గుండ్లకమ్మ పరివాహక ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేసామని అన్నారు. తుఫాన్ ప్రభావిత దృష్ట్యా, అందరు అధికారులు, కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని, కమిషనర్ నారాయణరావు తెలియజేశారు.



# ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### మహబూబ్ బాషా, తనుబుద్ధి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

### మెడికల్ కళాశాల పీపీపీ విధానాలతో ప్రజలను దోచుకుని కుట్ర

### కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన -మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 30**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని 12వ బ్లాకు అధ్యక్షులు గంట కోటిరెడ్డి, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, పట్టణ నాయకులు తనుబుద్ధి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం, రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. పని నువ్వు బ్లాక్ నాయకులు బారి గజమాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలన్న లక్ష్యంతో జగనన్న తన పాలనలో 17 ప్రభుత్వ వైద్యశాలను నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజ్ లను ప్రైవేటుపరం చేసి పేద ప్రజలను దోచుకునేందుకు కుట్ర పండుతున్నారని విమర్శించారు. కార్యక్రమం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో



12 వ బ్లాక్ ఇంచార్జ్, షేక్ మహమ్మద్ ఉస్మాన్, అధ్యక్షులు గంట కోటి రెడ్డి, టౌన్ అధ్యక్షులు షైక్ సలీమ్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు షాంశీర్ అలీ బేగ్,డాక్టర్ మక్బూల్ బాషా, 18వ బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గఫూర్, బాలామురలీకృష్ణ. అంజమ్మ శ్రీనివాస్.గోలమారి శ్రీనివాసరెడ్డి, సత్యం రెడ్డి, బాపన్ రెడ్డి, చెంచిరెడ్డి. గాయం శ్రీనివాస్ రెడ్డి.శ్రీనివాస్



రెడ్డి , పి ఎల్ పి యాదవ్ , సిరజ్, కరీముల్లా, చాటకొండ చంద్ర, నాగరాజు, గౌస్ మొహద్దిన్,వార్డెన్ నజీర్ సార్,బద్రీనాథ్, పత్తి రవిచంద్ర,ముక్తారెడ్డి, బాలకృష్ణ,వనజాక్షి, మహబూబ్ బాషా నాగార్జునరెడ్డి . సీఎం ఖాసిం,వైఎస్ఆర్సిపి టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ రఫీ, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు. పార్టీ నాయకులు,కార్యకర్తల పాలుగున్నారు.

# గుండ్లకమ్మ రిజర్వాయర్.. పరిసర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 30**

ప్రకాశం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఆదివారం మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిసర ప్రాంతాలు, వెంకటేశ్వర స్వామి గుడి వద్ద మద్దిపాడు ఎస్ఐ వెంకట సూర్య, ఆర్ఎస్ఐ తిరుపతిస్వామి, డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించి మాగ్గీ జగిలాం) బాంబ్ డిస్పోజల్ టీం సభ్యులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ చుట్టుపక్కల ఉన్న అన్ని ప్రవేశ మార్గాలు, డ్యామ్ పైభాగం, ఉద్యానవనం ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను గుర్తించే ప్రత్యేక జాగిలం తో సహా బాంబ్ డిస్పోజల్ టీమ్ ప్రతి మూలను పరిశీలించారు. ప్రజలు తరచూ సందర్శించే ప్రదేశమై ఉండటంతో ముందస్తు చర్యలు తీసుకున్నారు. అలాగే, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో వచ్చే వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, దేవస్థాన పరిసరాల్లోనూ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆలయ చుట్టుపక్కల ఉన్న ఏరియాలు వరకు డాగ్ స్క్వాడ్తో పరిశీలించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు, నేర నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమన్నారు.

## జిల్లాలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంఘాన్ని బలోపేతం చేయండి






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నవంబర్ 30:**

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంఘాన్ని ప్రకాశం జిల్లాలో బలోపేతం చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు పిలుపు నిచ్చారు. ఆదివారం నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం ఎన్టీఆర్ భవన్ అద్దంకి రోడ్ నందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నడిపినేని వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రంలో ఒక బలమైన సంఘంగా ఎదగటానికి పూర్తి అవకాశం ఉందని , ఈ సంవత్సరలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ద్వారా అనేక సమస్యలు పరిష్కారం జరిగిందని, ముఖ్యంగా బదిలీలు చట్టం రూపొందించడంలో, లాంగ్వేజ్ పండిట్ల అప్ గ్రేడేషన్ చేయడంలో, అంతర్ జిల్లాలకు బదిలీ చేయడంలో ఇంకా అనేక సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో 25 జిల్లాల్లో ఎన్ టి ఏ జిల్లా శాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. టెట్ అరత పరీక్ష విషయంలో ఉపాధ్యాయుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయం ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉంటుందని, ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలు ఈ ప్రభుత్వం చెల్లించడానికి సుముఖంగా ఉందని, రాబోయే రోజుల్లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఒక బలమైన సంఘం ఎదగడానికి అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బోడపాటి హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడిగా ఆళ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడా రామలింగయ్య, ఆర్థిక కార్యదర్శి గుల్లా మధు, అసోసియేట్ అధ్యక్షులుగా మద్ది రెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శిగా కంద్రా మల్లికార్జునరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గద్దె రామ కోటేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ షేక్ మొజాయిద్దీన్, గుంటూరు జిల్లా అధ్యక్షులు పి సాయి విశ్వనాథ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి రాజా, ప్రకాశం జిల్లాలోని వివిధ మండలాల నుంచి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## దిత్వా తూఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 30**

దిత్వా తుఫాను ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రకాష్ రావు తెలిపారు.రైతులు వరి కోతలు తాత్కాలికంగా నిలిపివేయాలని,పొలాల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు.మినుములో వేరు కుళ్లు,ఆకు మచ్చ వచ్చే ప్రమాదం ఉండడంతో హెక్సా-కోనాజోల్ లేదా ప్రొపీ-కోనాజోల్ పిచికారీ చేయాలని సూచించారు.కంది పంటలో తేమ అధికమైతే యూరియా,పొటాషు చల్లడం ద్వారా నష్టం తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.



# నేడు మీకోసం కార్యక్రమం రద్దు

**– వెల్లడించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ**

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 30**

దిత్వా తుఫాన్ దృష్ట్యా సోమవారం ఒంగోలు కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) మీ కోసం కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఇన్చార్జ్ ఎస్పి బి ఉమామహేశ్వర్ వేర్వేరు ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) కార్యక్రమం నిమిత్తం ఒంగోలుకు రావద్దని ఆ ప్రకటనలో కోరారు.

# మార్కాపురం జిల్లా ఏర్పాటు సరే !! ఆదాయ వనరులు ఏవి?

*ఆర్థిక వనరులు లేకపోతే జిల్లా కు తీవ్ర నష్టం*

*గిద్దలూరులో వైఎస్ఆర్సిపి మీడియా సమావేశం ఇన్ఛార్జ్ కె నాగార్జున రెడ్డి*



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 30**

ఆదాయ వనరులు లేకుండా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయటం వలన జిల్లా అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని, తీవ్రమైన నష్టం కలుగుతోందని గిద్దలూరు వైఎస్సార్సిపి ఇంచార్జి కె నాగార్జున రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. గిద్దలూరులోఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కుందూరి నాగార్జున రెడ్డి, నూతన మార్కాపురం జిల్లా ఏర్పాటుపై మాట్లాడుతూ ఆర్థిక వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించడం అన్యాయమని, తరచి నియోజకవర్గంలోని విస్తారమైన భూములు, ఆదాయ వనరులు పాత ప్రకాశం జిల్లాలో ఉంచడం వల్ల మార్కాపురం జిల్లాకు నష్టం జరిగిందన్నారు దర్శి, దొంకొండలను నూతన జిల్లాలో కలపకపోతే పరిశ్రమలు వచ్చే అవకాశశమే లేదని నాగార్జునరెడ్డి తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి లేకపోతే నిరుద్యోగ సమస్య తలెత్తుతాయన్నారు. కొత్త జిల్లాలోని గత వైసిపి ప్రభుత్వం లో ప్రారంభించిన మెడికల్ కాలేజీని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనివలన పేదవారికి వైద్య విద్య లభించడం చాలా కష్టమవుతుందని ఎద్దేవా చేశారు.పశ్చిమ ప్రకాశంలో పూర్తిగా వెనుకబడిన గిద్దలూరు అభివృద్ధి చెందాలంటే గిద్దలూరు ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. రెవెన్యూ డివిజన్ హోదా వస్తే ప్రాంతానికి పరిపాలనా సౌకర్యాలు, అభివృద్ధి చెందే అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని నాగార్జున రెడ్డి తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఆదాయ వనరులు తప్పనిసరి గా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి కడప వంశిధర్ రెడ్డి మనం బాలంకి రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి ఒసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కల సమేతా అయ్యప్ప స్వామి వారి దేవాలయం 33 వ వార్షికోత్సవనికి

* భారీ అన్నాసమారాధన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి.
* ఆలయ ధర్మకర్త ,ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాగుల్లి..సుబ్బారావు



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 30:** శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల సమేత అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు నేడు ఆదివారం ఆలయ పాలకవర్గ సభ్యులతో జరిగిన సమావేశం

డిసెంబర్ 2-12-2025 తారీకు మంగళవారం నాడు ఆలయ 33 వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష ధర్మకర్త కొట్టగుల్లి .సుబ్బారావు నిర్వహించారు.

ఈ సంవత్సరం జరిగే ఆలయ 33 వ వార్షికోత్సవాలలో పాడేరు పుర ప్రజలు,భక్తులు, ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు, అందరూ హాజరయ్యేలాగా భక్తులకు ఎటువంటి ఆసాకర్యం లేకుండా చూడాలని ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి. సుబ్బారావు ఆదేశించారు. ఆరోజు జరిగే భారీ అన్నసంతర్పణ కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరు కావచ్చు అని కమిటీ సభ్యులు అంచనా వేశారు. కావున భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేస్తామని కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ రొబ్బి .రాము, ఇమ్మడిశెట్టి .అనిల్, కోశాధికారి ఆదిత్య, దాము ప్రచార కార్యదర్శులు హెూటల్ సత్తిబాబు, కొణతాల ప్రశాంత్, మెకానిక్ సత్తిబాబు, అయ్యప్ప శ్రీనివాస్, జ్యోతి మందిర్ ప్రకాష్ అన్నదాన కమిటీ సీతారాం, అశోక్ ,కమిటీ, ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ దేవస్థానంలో భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలు ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 30 :**భక్తుల సౌకర్యార్థం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం సేవలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు మరియు దేవదాయ శాఖ కమిషనర్ సూచనల మేరకు దర్శనాలు, అభిషేకాలు, ప్రత్యేక సేవలు, ప్రసాదం టోకెన్ల బుకింగులు ఇకపై ఆన్‌లైన్‌లో పొందుపరచబడ్డాయి.దేవస్థానం సందర్శించాల నుకునే భక్తులు %ఛిఛి.ఖజూవఎజూశ్రీవం .ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా లేదా "మన మిత్ర" వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా టిక్కెట్లు సులభంగా బుక్ చేసుకోవచ్చు.అలాగే సేవల రుసుములు, అన్నదానం, శాశ్వత పూజలు, విరాళాల చెల్లింపులు క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, భారత్ పే (యు పి ఐ) ద్వారా చెల్లించుకునే వీలును కల్పించారు. భక్తుల సౌలభ్యం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేవస్థానంలో %ుూ% మెషీన్లను కూడా ఏర్పాటు చేశారు.

దేవస్థానం అధికారులు భక్తులు ఈ డిజిటల్ సౌకర్యాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.

## ఉత్తరాంధ్ర కళాకారుల చే నిర్మించిన చిత్రం

ఎవడి సినిమాకి వాడే హీరో'




**విశాఖ పెన్ పవర్ నవంబర్ 30:**ఎవడి సినిమాకి వాడే హీరో టైటిల్ తో విశాఖలో ఉత్తరాంధ్ర కళాకారుల చే నిర్మించిన చిత్రం విడుదలకు సిద్ధమయింది. డిసెంబర్ 13వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు చిత్ర నిర్మాణ ప్రముఖులు విలేకరుల సమావేశంలో తెలిపారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ పిఏ భాస్కరరావు, ప్రొడ్యూసర్ దుగ్గివలస దివాకర్, సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి చిత్ర బృందంతో కలిసి ఆదివారం ఉదయం విజయ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విశాఖ వాసులకు దశాబ్దాలుగా పరిచయం ఉన్న పిఏ భాస్కరరావు సారథ్యంలో ఈ చిత్ర నిర్మాణం చేసుకోవడం స్థానిక కళాకారులకు ఇందులో అవకాశం కల్పించడం అభినందనీయం అన్నారు. చిత్రం తప్పకుండా విజయవంతం అవుతుందని, కళాకారులంతా అద్భుతంగా నటించారని చిన్న సినిమాలను ఆదరించాలని ఫిలిం డైరెక్టర్ దుగ్గివలస దివాకర్ పేర్కొన్నారు. కళలకు పుట్టినిల్లు విశాఖ అని గతంలో విశాఖలో నిర్మించిన అనేక చిత్రాలు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులు సొంతం చేసుకున్నాయని ఈ చిత్రం కూడా తప్పకుండా విజయవంతం అవుతుందని సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి పేర్కొన్నారు. సమావేశంలో నటీనటులు మల్లికా జానీ మాస్టర్ బుజ్జి వీరేష్, రచయితలు సనార వంశి ,సత్యవాద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మురళి వ్యవహరించారు.

# విశాఖలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు






* వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం వేడెక్కింది
* ఆర్‌కే బీచ్ వద్ద వాలంటీర్స్ విభాగం ఆధ్వర్యంలో భారీ సంతకాల సేకరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 30 :**ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం విశాఖలో ఊపందు కుంది. జిల్లా వాలంటీర్స్ విభాగం అధ్యక్షుడు పీలా ప్రేమ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆర్‌కే బీచ్ సమీ పంలోని ఏయూ కన్వెన్షన్ వద్ద ఆదివారం భారీ గా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, మాజీ మంత్రి బాలరాజు పాల్గొన్నా రు.పేదలకు వైద్యవిద్య దూరం చేసే నిర్ణయం నేత లు ఆగ్రహం సంతకాల సేకరణ కార్యక్ర. మాన్ని ఉద్దేశించి మాట్లాడిన నేతలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై పెద్ద ఆర్థిక భారం అవుతుందని ఆగ్రహించారు. వైద్య విద్య ఖరీదై సాధారణ విద్యార్థులకు అందనంత దూరం అవుతుందని, అలాగే ఉచిత వైద్యం హక్కు కోల్పోయే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు,ఈ అనాలోచిత నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సంతకాల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో పలువురు నేతలు, కార్యకర్తల పాల్గోలు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సతీష్ వర్మ, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెర్ల విజయచందర్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు, జోనల్ అధ్యక్షులు ఎం. సునీల్, అంబటి శైలేష్, రాష్ట్ర వాలంటీరీ విభాగం ప్రధాన కార్యదర్శి పులగం శ్రీనివాస రెడ్డి, విభాగం సభ్యులు మొల్లి వెంకటరమణ, వార్డ్ అధ్యక్షుడు మదుపాడ రవి, జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి వర్మ, ఉపాధ్యక్షురాలు ఇప్పిలి పార్వతి, తూర్పు ఎస్సీ విభాగం అధ్యక్షుడు బంగారు భవాని శంకర్ తదితర నేతలు పాల్గొన్నారు.అలాగే బెందాలం పద్మావతి, చొల్లంగి నాగేశ్వరరావు, ఆడారీ దివ్యకళ, మీసాల ప్రదీప్, నగిరెడ్ల పోలి శెట్టి, అచ్చి సుధీర్ రెడ్డి, బాధ శ్రీను, కనకాల కృష్ణ, మౌలిక రెడ్డి, రమా, నక్కాన కమల్, గుడ్ల నర్సింగ్ రెడ్డి, సబ్బీర్, ఇతర సీనియర్ నాయకు లు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## కాకి గంగరాజు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి





**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 30:** జీవీఎంసీ 11వ వార్డు గాం%ఎ%ధీ నగర్ లో టీడీపీ నాయకులు వి జ్యువలరీ మార్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు)ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన గంగరాజును ఆయన అభినందించి పేదలకు ఉచిత వైద్యం అందించడం హర్షించదగ్గ విషయమని, పేదలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు దాతలు నిర్వాహకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలోవైద్య సుమారు 200 11వ వార్డు,సమీప ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె శ్యామ్.డాక్టర్ నవీన్ డాక్టర్ భరత్ డాక్టర్ వైద్య బృందం వైద్య సేవలు ప్రధానంగా బీపీ,షుగర్, జనరల్ చెకప్ చేశారు.వైద్య సేవలు అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని కాకి గంగరాజు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓమ్మి సన్యాసి రావు. 11 వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు.వార్డ్ ఇంచార్జ్ శ్రీ అచ్యుత్ రావు.జనసేన పార్టీ అధ్యక్షులు సారిపల్లి రాము, రామడుగు విక్రమ్.సీనియర్ నాయకులు మూది అప్పారావు,కృష్ణంరాజు. సింహాద్రి శేఖర్,రంగాల మంగరాజు.రేఖ.జయమ్మ. జ్యోతిర్మయి.లలిత రాజేశ్వరి. గాంధీనగర్ గ్రామ అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు.కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఆరోగ్యం, పరిశుభ్రతపై శిక్షణ



అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 30:**-ఆరోగ్యం పరిశుభ్రతపై విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా అందించడం జరిగిందని విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భార్గవి అన్నారు. శుక్ర శనివారం లో స్థానిక ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రుతుక్రమం గురించి బహిరంగంగా మాట్లాడే ధైర్యాన్ని విశ్వాసాన్ని మహిళలు పెంపొందించుకోవాలన్నారు. సృష్టిలో భాగమైన స్త్రీల రుతుక్రమ సమస్యపై నేటి సమాజ పరిస్థితులలో తప్పనిసరి అన్నారు. రుతుక్రమ సమయంలో స్త్రీలు నిర్భయంగా మాట్లాడవచ్చును అన్నారు. ఫ్రంట్ లైన్ కార్మికుల కోసం ఇలాంటి సామర్థ్య వృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. రుతుక్రమ సమయంలో మహిళలు తప్పనిసరిగా పరిశుభ్రత మరియు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి పి వి వి ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్స్ తో పాటు సుమారు 200 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ డాక్టర్ కందులనాగరాజు పుట్టినరోజు వేడుకలు





**పదివేల మందికి చీరలు దుప్పట్లు పంపిణీ**

**విందు భోజనాలు.. పసందైన కానుకలు**

**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 30:**ప్రముఖ సంఘ సేవకులు ..జనసేన పార్టీ నాయకులు.. 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు దాతృత్వానికి మారుపేరుగా నిలిచారని జనసేన పార్టీ నాయకులు విశాఖ దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కొనియాడారు.. ఆదివారం కందుల నాగరాజు పుట్టినరోజు వేడుకలు

నేరెళ్ల కోనేరు జంక్షన్ లో ఉన్న ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుట్టినరోజు వేడుకల్లో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నగర మేయర్ పీలా శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ

నిరుపేదలకు నిరంతరం సేవ చేయాలనే మంచి సంకల్పంతో కందుల అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.. పేదలకు అండగా నిలవడంతో పాటు తన పరిధి మేరకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శప్రాయాలుగా నిలుస్తున్నారన్నారు.. నిరుపేదలకు నిత్యవసరాలు.. తోపుడు బండ్లు.. నవవధువులకు నూతన వస్త్రాలు

మంగళ సూత్రాలు.. అలాగే వివిధ రకాల శుభకార్యాలకు పట్టుచీరలు దేవాలయాలకు వివిధ రకాల వెండి.. బంగారు వస్తువులు ఇలా లెక్కలేనన్ని సహాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కందుల నాగరాజు కే దక్కుతుందన్నారు. సేవలకు చిరునామాగా నిలిచిన డాక్టర్ కందుల .భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు

జరుపుకోవాలని వీరు ఆకాంక్షించారు..32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ

తన పరిధి మేరకు విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు..

కులాలకు..

మతాలకు అతీతంగా దక్షిణ నియోజకవర్గం పరిధిలో సాయం కోరేవారందరికీ ఏదో ఒకటి చేయాలనే మంచి సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.. అలాగే తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ గా గెలిపించిన ప్రజల ఆకాంక్షల మేరకు తన వార్డు ను పూర్తిస్థాయిలో రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నట్లు నాగరాజు చెప్పారు.. ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని

వాటిని కూడా పూర్తి చేసేందుకు సహకరించాలని అతిథులను కోరారు.

కందుల నాగరాజు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఈ ఏడాది అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.. ప్రధానంగా 10000 మంది నిరుపేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే తోపుడు బండ్లు అందజేశారు. అందరికీ విందు భోజనం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కానుకలు అందజేశారు.. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.. ఈ పుట్టినరోజు వేడుకలకు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి

డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించగా కెఎన్ఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు కందుల బద్రీనాథ్ కేదార్నాథ్ పలువురు కార్పొరేటర్లు.. మాజీ కార్పొరేటర్లు.వార్డ్ అధ్యక్షులు.. పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు.. అనేకమంది స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పాల్గొని కందుల నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే కందుల దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు..



# జగ్గంపేటలో "డ్రగ్స్ వద్దు బ్రో- సైకిల్ తొక్కు బ్రో" ర్యాలీ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30:** జగ్గంపేటలో ఆదివారం పోలీసులు "డ్రగ్స్ వద్దు బ్రో- సైకిల్ తొక్కు బ్రో" అనే నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాధరావు తమ సిబ్బందితో కలిసి సైకిళ్ల పై జగ్గంపేట పురవీధుల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ప్రాంతాల్లో ఉన్నటువంటి చాలామంది యువత ఎటువంటి గంజాయి వినియోగించకుండా చూసుకునే బాధ్యత తమపై ఉందన్నారు. అదేవిధంగా గంజాయి పండించడం, అమ్మడం, కొనడం మరియు రవాణా చేయడం వలన చట్టరీత్యా కఠినమైన శిక్షలు పడతాయన్నారు. మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించారు. స్కూల్స్ మరియు కాలేజీల పరిసర ప్రాంతాలలో ఏదైనా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం ఉంటే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబర్ కు తెలియచేయాలని, సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్నా, విక్రయించినా లేదా వాడినా కఠినమైన శిక్షలు విధించబడతాయని 10 నుండి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు లక్షల రూపాయల జరిమానా పడే అవకాశం ఉందని వివరించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రతిజ్ఞ చేశారు.

# ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు - భారత్ టాలెంట్స్ అవార్డ్స్ ప్రధానం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 30:**ర్యాలి గ్రామంలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్, శ్యామ్ జాదూగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో పదవ జాతీయస్థాయి భారత్ టాలెంట్ చిల్డ్రన్స్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా ఎంపికైన 18 మంది చిన్నారులు వివిధ కళారూపాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి బాల విభూషణ్, బాల భూషణ్, బాలశ్రీ అవార్డులు అందుకున్నారు.

ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం. దివ్య రెడ్డి, సౌభాగ్య గ్రూప్ అధినేత చిన్నం చంద్రారెడ్డి దంపతులు చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ "చిన్నారులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కళ, కలలు దోహదం చేస్తాయి. పిల్లలకు ఇష్టమైన కళలో శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి" అని సూచించారు.కార్యక్రమంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్ సీత, తేజశ్రీ పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30**: మండలంలోని జె.కొత్తూరు గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5200 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి జూదరులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. జూద క్రీడలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల వార్డు అధ్యక్షుల సమావేశం.



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 30:** జీవీఎంసీ 19 వవార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు ఆధ్వర్యంలో వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొని అనుబంధాల సంఘాల అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడారు.పార్టీకి అనుబంధ సంఘాలే పట్టుకొమ్మలు అని అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రతి ఒక్కరూ వారి వారి కమిటీలో 8 మంది సభ్యులతో కూడిన పార్టీకి నిస్వార్థంగా నిలబడే వ్యక్తులను నియమించుకోవాలని, వార్డులో పార్టీకి బలంగా అనుబంధ సంఘాలు ఉండాలని ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు అనుబంధ సంఘాల అధ్యక్షుల ప్రాముఖ్యతనుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కె అర్ పాత్రుడు,మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి ,జిల్లా పార్టీ కార్యదర్శి బోండా శ్రీను,తూర్పు నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు మొల్లి వెంటరమణ,జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి కనకల కృష్ణ, వార్డు ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు,

వార్డు వైస్ ప్రెసిడెంట్ కిలపర్తి గోవిందు, వార్డు కార్యదర్శి కనకల గురునాయుడు వీరమ్మ, అలాగే వార్డు యువజన విభాగం అధ్యక్షులు కంటుబోతు తులసీరామ్ మరియు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సీనియర్ నాయకులుకార్యకర్తలు ,మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# కొత్తపేటలో దోమల నిర్మూలనే లక్ష్యం- ఆరోగ్య విభాగం కసరత్తు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు30:**కొత్తపేట మండల అభివృద్ధి అధికారివారి కార్యాలయంలో శనివారం జరిగిన హెల్త్ అసిస్టెంట్స్ వీక్లీ రివ్యూ మీటింగ్‌లో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా జ్వరాలపై నిరంతర సర్వే నిర్వహించి, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా దోమల ఉత్పత్తిని అరికట్టే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు.

డ్రైనేజీలు, నీటికుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో దోమల గుడ్లు,లార్వా నిర్మూలన కోసం క్రిమిసంహారక మందుల స్ప్రేయింగ్‌ను క్రమం తప్పకుండా చేపట్టాలని, రక్షిత మంచినీటి క్లోరినేషన్ వాటర్‌ట్యాంకుల శుభ్రతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన తెలిపారు. రికార్డులను పరిశీలించి తగు మార్గనిర్దేశం చేస్తూ డెంగ్యూ కేసులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

దోమకాటు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధుల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని కూడా నక్కా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి ఎస్. రాజబాబు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విఫలమైన మావోయిస్టుల బంద్



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 30 :** ఆదివారం ఏజెన్సీ బంద్ కు మావోయిస్టు పిలుపునివ్వగా విఫలమైందని పలువురు అంటున్నారు.

ఎన్ కౌంటర్ లకు నిరసనగా మావోయిస్టులు బంద్ కు పిలుపునివ్వగా విఫ్లమైందనే అంటున్నారు. ముందస్తు చర్యలలో భాగంగా ఏలేశ్వరం డిపో నుండి వైరామవరం వచ్చే బస్సు సర్వీసులను రద్దు చేశారు. యధావిధిగా ప్రైవేట్ సర్వీస్ లు తిరిగాయి. యధావిధిగా దుకాణాలు తెరుచుకున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 30.**తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు సోమవారం జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ గారి ఆధ్వర్యంలో 23వ వార్డు లో ప్రచారం చేపట్టారు.

కృష్ణుడు గుడి ప్రాంగణంలో భక్తులకు ఫామ్ ప్లేట్లు పంపిణీ చేస్తూ, రేపు మధ్యాహ్నం 3 గంటల నుండి ఎన్ కె గ్రౌండ్లో జరిగే ఈ మహాసమ్మేళనంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్త జనులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. పాల్గొన్న వారు 23వ వార్డు ప్రెసిడెంట్ కాకర్ల శివ, కోడిత్రాసు వెంకటేష్, బండి దుర్గా ప్రసాద్, సుధీర్, కృష్ణుడు గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వర బియ్యం కట్టి శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతరకు శ్రీకారం

## నేటి నుండి బలుసులమ్మ జాతర పనులు ప్రారంభం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 30.**తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మవారి దేవస్థానం లో, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు ఆలయ చైర్మన్ శ్రీరంగం రామాంజనేయులు (అంజి) ఆధ్వర్యంలో జాతర మహోత్సవ పనులకు భవ్యంగా శ్రీకారం చుట్టారు.

ఆదివారం ఉదయం 8:56 గంటలకు అమ్మవారి సన్నిధిలో విగ్నేశ్వర మీది కట్టి, గణపతి పూజ, అభిషేకాలు మొదలైన శాస్త్రీయ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ ఫణి శర్మ మరియు ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ, గోపీనాథ్ శర్మ, మల్లికార్జున రావు నూతనోత్సాహంతో నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ శ్రీరంగం రామాంజనేయులుల తల్లిదండ్రులు శ్రీరంగం సత్యనారాయణ, శ్రీమతి సావిత్రి చేతుల మీదుగా పూర్తి చేసి, 12.03.2026 నుండి 27.03.2026 వరకు జరిగే శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు

ఆలయ కార్య నిర్వహణ అధికారి బీవీ చంద్రశేఖర్, ఆలయ సభ్యులు నీలం సురేష్, దాట్ల జగన్నాథ రాజు, జయప్రకాశ్, పట్నాల రాంపండు, సిహెచ్ కిరణ్, చవ్వాకుల వెంకటరమణ, మల్లిడి రాంబాబు, రుద్ర విజయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతర నిమిత్తం విరాళాలు

జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వ్యాపారవేత్తలు అప్పన వెంకట సత్య రమేష్ కుమార్ దంపతులు (1,01,116 విరాళం ప్రకటించారు.

బలుసులమ్మ తల్లి లలితా పారాయణ సభ్యులు 1,01,116,

పాతూరు యూత్ సభ్యులు %ు% ఆలయ సభ్యులు సుంకర ధన బాబు 1,01,116 విరాళం ప్రకటించి అందరి అభినందనలు పొందారు.

# షాకింగ్... యూకేలో భారత యువకుడిని కత్తులతో పొడిచి చంపేశారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** విదేశాల్లో మృతి చెందిన మరో భారతీయ యువకుడి కథ తాజాగా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... యూకేలో వోర్ స్టర్ లో నవంబర్ 25న హర్యానాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు! దీంతో.. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

అవును... యూకేలో దారుణం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... భారతీయ యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన ఈ నెల 25న జరగ్గా.. చికిత్స పొందుతూ విజయ్ మృతి చెందాడు. ఈ క్రమంలో ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విజయ్ కుమార్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అంతకు ముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ లో ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, జనవరిలో బ్రిటన్ కు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలుముకుంది. ఈ సందర్భంగా స్పందించిన చర్కి దాద్రి ఎమ్మెల్యే సునీత సత్పాల్ సంగ్వాన్.. ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా.. న్యాయం జరిగేలా, నేరస్థులు ఖచ్చితంగా జవాబుదారిగా ఉండేలా.. పారదర్శకంగా, న్యాయంగా, సమయానుకూలంగా దర్యాప్తు జరగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని భారత్ కు తీసుకురావడానికి ప్రభుత్వ సహాయం కోరారు. మరోవైపు.. బద్రాలో జాగ్రంబాస్ గ్రామంలో నివసిస్తున్న విజయ్ సోదరుడు రవి కుమార్ తక్షణ జోక్యం కోరుతూ విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు! ఈ లేఖలో.. విజయ్ తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకునే ముందు గతంలో కొచ్చిలో పనిచేసేవాడని తెలిపారు. మద్దతు కోసం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, హర్యానా సీఎం నయాబ్ సింగ్ షైనీలను కూడా సంప్రదించారని తెలుస్తోంది.

**వెస్ట్ మెర్సియా పోలీసుల అధికారిక ప్రకటన!:**

మంగళవారం ఉదయం (నవంబర్ 25) తెల్లవారుజామున 4:15 గంటల ప్రాంతంలో వోరెస్టర్ లోని బార్బోర్న్ రోడ్ లో 30 ఏళ్ల వ్యక్తిని అధికారులు తీవ్ర గాయాలతో కనుగొన్నారని పోలీసులు తెలిపారు. అనంతరం అతన్ని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. ఆయన చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానస్తులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# మూడేళ్లలో ఇంత మార్పా... చాట్ జీపీటీ ప్రభావం ఏ స్థాయిలో అంటే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** మూడేళ్ల క్రితం 2022 నవంబర్ 30 వరకూ ఎవరికి ఏ సందేహం వచ్చినా, ఏ విషయం గురించి తెలుసుకోవాలన్నా.. ఆన్ లైన్ వేదికగా మూడు ఆప్షన్స్ ఉండేవి. ఇందులో భాగంగా... ఒకటి గూగుల్ సెర్చ్ లో టైప్ చేయడం.. వీడియో చూసి తెలుసుకోవాలంటే యూట్యూబ్ కి వెళ్లడం.. అలెక్సాలో అడగడం. కానీ ఆ రోజు తర్వాత లెక్కలు మారిపోయాయి. ఆ మూడు ఆప్షన్స్ నూ పక్కకి నెట్టేసింది చాట్ జీపీటీ!అవును... ఇప్పుడు ఆన్ లైన్ ప్రపంచంలో సెర్చింగ్ లో చాట్ జీపీటీ ఎంట్రన్స్ లా మారిపోయింది. 2022 నవంబర్ 30న ప్రవేశపెట్టబడింది శామ్ ఆల్ట్ మన్ కు చెందిన చాట్ జీపీటీ. ఇది ప్రవేశపెట్టబడిన కొన్ని నెలల్లోనే 100 మిలియన్ల (10 కోట్లు) మంది యూజర్స్ కి చెరువైన చాట్ జీపీటీ.. 2025 చివరి నాటికి 800 మిలియన్ల (80 కోట్లు) మంది వినియోగదారులకు చేరింది. ఈ నెంబర్స్ చాలు చాట్ జీపీటీ ప్రభావం గురించి చెప్పడానికి. ఇలా రోజు రోజుకీ యూజర్స్ ని పెంచుకుంటే.. ఈ భూగ్రహం పై అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాప్ గా మారిపోయింది! ఈ క్రమంలో దీన్ని అత్యధికంగా అగ్రరాజ్యం అమెరికాలో వినియోగిస్తుండగా.. అనంతరం భారతదేశమే రెండో అతిపెద్ద మార్కెట్ గా నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో బ్రెజిల్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ ఉన్నాయి. 2025 ప్యూ రీసెర్చ్ సెంటర్ అధ్యయనంలో అమెరికాలో 34% మంది పెద్దలు దీన్ని ఉపయోగించారు. ఇదే క్రమంలో... సిమిలర్ వెబ్ డేటాను ఉపయోగించిన ఒక నివేదిక ప్రకారం... గూగుల్ నుంచి న్యూస్ సైట్ లకు ట్రాఫిక్ 2024 మధ్యలో 2.3 బిలియన్లకు పైగా విజిట్స్ ఉండగా.. 2025 మే నాటి ఆ సంఖ్య 1.7 బిలియన్లకు పడిపోయింది. అదే విధంగా.. జీరో క్లిక్ లతో ముగిసే న్యూస్ లకు సంబంధించిన సెర్చ్ వాటా ఒక సంవత్సర కాలంలో 56% నుంచి 69%కి పెరిగింది. దీనికి కారణం ఏఐ సృష్టించిన స్నాప్ చాట్ ను దాటి చాలా మంది స్క్రోల్ చేయకపోవడమే. అదేవిధంగా... చాట్ జీపీటీ ప్రభావం సెర్చ్ ఇంజిన్ లకు మించి ప్రతిధ్వనించింది. ఇందులో భాగంగా.. అలెక్సా స్పీకర్లు, గూగుల్ హోమ్ వంటి వాయిస్ అసిస్టెంట్ల సంఖ్య కొద్దిగా తగ్గింది. 2025 వాయిస్ సెర్చ్ గణాంకాల సారాంశం ప్రకారం... 12 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో సుమారు 34% మంది స్మార్ట్ స్పీకర్ ను కలిగి ఉన్నారని అంచనా వేయబడింది. ఇది 2023లో 35%గా ఉంది. అయితే దీనికి వురుద్ధంగా యూట్యూబ్ మాత్రం ఇప్పటికీ ఒక పెద్ద సైట్ గానే ఉందని చెబుతున్నారు. దీనికి 2024 నాటికి సుమారు 2.74 బిలియన్ల వినియోగదారులు ఉండగా.. 2010 నుంచి ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోందని అంటున్నారు. ఈ క్రమంలో అమెరికాలో టీనేజర్లు సుమారు 90% మంది తాము యూట్యూబ్ ని వినియోగిస్తున్నామని చెబుతున్నారు. వాస్తవానికి చాట్ జీపీటీ లాంచ్ అయిన కొత్తలో.. ఏఐ వల్ల లక్షలాది ఉద్యోగాలు పోతాయని నిపుణులు అంచనా వేశారు. అయితే కొన్ని రంగాల్లో నిజంగానే దీని ప్రభావం మొదలైంది. ఇందులో భాగంగా... వెబ్ డెవలపర్ లు, ట్రాన్స్ లేటర్లు, అమెరికన్ కాలేజీ విద్యార్థుల కోసం ఎస్సేలు రాసే కెన్యా ఫ్రీలాన్సర్లు దీని కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా.. ఇది చాట్ జీపీటీ టైమ్ అని మాత్రం చెప్పొచ్చు!

# వీరి వయసు 22 ఏళ్లు.. వీళ్ల సంస్థ విలువ రూ.80వేల కోట్లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ముగ్గురు స్నేహితులు.. అందులో ఇద్దరు భారత్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడిన కుటుంబాలకు చెందిన వారు. వీళ్ల పేర్లు.. సూర్యమిథా, ఆదర్శ్ హిరేమత్, బ్రెండెన్ ఫూడీ. వీళ్లు ముగ్గురు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న బెల్లార్ మెన్ కాలేజీ ప్రిపరెటరీ స్కూల్లో ఫ్రెండ్స్. అప్పటి నుంచీ వీళ్లది సక్సెస్ ఫుల్ టీమ్. స్కూల్ లో డిబేట్ పోటీలు పెడితే సూర్య – ఆదర్శ్ టీమ్ ఎప్పుడూ ముందుండేది. ఈ క్రమంలో వీరిద్దరికీ బ్రెండెన్ కూడా జత కలిశాడు. అవును... అద్భుతాలు సృష్టించాలంటే బాగా చదువుకోవాల్సిన అవసరమే లేదు! ప్రధానంగా ఎవరిని వారు నమ్ముకోవాలి.. ఎంచుకునే మార్గంపై పట్టు సంపాదించాలి.. టీమ్ వర్క్ పై నమ్మకం పెట్టుకోవాలి. వీళ్లు ముగ్గురూ చేసింది అదే. వాస్తవానికి హైస్కూల్ చదువయ్యాక వీళ్లు ముగ్గురూ వారికి నచ్చిన కోర్సుల్లో జాయిన్ అయ్యారు. ఇందులో భాగంగా... జార్జ్ టౌన్ యూనివర్సిటీలో బ్రెండెన్ ఎకనామిక్స్ చదువుతుంటే.. అదే యూనివర్సిటీలో సూర్యామిథా ఫారిన్ సర్వీస్ కోర్సులో చేరాడు. మరోవైపు హ్యార్వర్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్ కోర్సులో చేరాడు ఆదర్శ్. ఇలా ఎవరి అభిరుచికి తగ్గట్లు వాళ్లు కోర్సులు ఎంచుకున్నా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కచ్చితంగా భవిష్యత్తును శాసించబోతోందని మాత్రం బలంగా నమ్మారు. ఈ క్రమంలో ఒక ఏఐ స్టార్టప్ పెట్టాలని అనుకుని.. అనుకున్నదే తడవుగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే "మెర్కోర్" అనే సంస్థను స్థాపించారు. ఇండియాలోని ఐటీ అభ్యర్థులకు ఆన్ లైన్ వేదికగా అమెరికాలో ఉద్యోగాలు చూపించాలన్నది ఈ స్టార్టప్ లక్ష్యం. అయితే ఇక్కడ వీరు రొటీన్ కి భిన్నంగా ఆలోచించింది ఏమిటంటే.. ఇక్కడ అభ్యర్థుల నియామకంలో మనుషులని కాకుండా ఏఐని వాడాలనుకున్నారు. ఈ సమయంలో... ఏఐ అవతార్ లే స్క్రీనింగ్ నుంచి ఇంటర్వ్యూలు, జీతాలు, అభ్యర్థులు ఏ ఉద్యోగానికి సరిపోతారు వంటి అన్ని పనులూ చక్కబెడతాయి. దీనికోసం వాళ్లు చదువు మధ్యలోనే మానేశారు!

అది రిస్క్ అని అనిపించినా... లైఫ్ లో ఏ రిస్కూ తీసుకోకపోవడమే అతి పెద్ద రిస్క్ అనే సిద్ధాంతాన్ని నమ్మినట్లున్నారు! ఇలా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ఉద్యోగ నియామకాలను పూర్తి చేసే ఆలోచన పెట్టుబడిదారులకు బాగా నచ్చింది. ఈ నేపథ్యలోనే... ఉబర్ లాంటి కంపెనీకి నిధులు ఇచ్చి, ప్రోత్సహించిన బెంచ్ మార్క్ సంస్థ వీళ్లకీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. ఇదే సమయంలో.. మరికొన్ని సంస్థలూ తోడవ్వడంతో వీళ్లకు 30వేల కోట్లు అందాయి. ఇక వాళ్లు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తాము ఎంచుకున్న మార్గంలో రిక్రూట్ మెంట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి.. ఐదు లక్షల మంది అభ్యర్థులను స్క్రీనింగ్ చేసిన మెర్కోర్ విలువ ఇప్పుడు రూ.80 వేల కోట్లకు చేరుకుంది. దీంతో... 22 ఏళ్ల వయసులోనే వీళ్లు బిలియనీర్స్ గా ఎదిగి.. 23 ఏళ్ల వయసులో ప్రపంచంలో అత్యంత చిన్న వయస్సు బిలియనీర్ గా జుకర్ బర్గ్ పేరిట ఉన్న రికార్డును ఈ ముగ్గురూ బద్దత్తు కొట్టారు. కేవలం 30 మంది సభ్యులు మాత్రమే ఉన్న ఈ సంస్థకి బ్రెండెన్ సీఈఓగా ఉన్నారు. ఇక ఢిల్లీ నుంచి కాలిఫోర్నియా వెళ్లి స్థిరపడిన కుటుంబానికి చెందిన సూర్యామిథా ఛైర్మన్ గా ఉన్నారు. ఇదే సమయంలో.. కర్ణాటక నుంచి వెళ్లి స్థిరపడిన కుటుంబానికి చెందిన ఆదర్శ్ సీటీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. వీళ్ల సేవలకు రోజుల చొప్పున కాకుండా గంటల చొప్పున ఫీజుని వసూలు చేస్తున్నారు.

# ఫిర్యాదుదారే నిందితుడు.. టీటీడీ నెయ్యి కేసులో ట్విస్టు! మరో 11 మందిపై కేసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. డిసెంబరు 15లోగా సుప్రీంకోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న సీబీఐ సిట్ కేసు దర్యాప్తులో వేగం పెంచింది. ఇటీవల టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విచారణ, ఆ తర్వాత అప్పటి ప్రొక్యూర్మెంట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్టు చేసింది. ఇక తాజాగా టీటీడీలో పనిచేస్తున్న మరో 11 మందికి ఈ కల్తీ వ్యవహారంలో భాగస్వామ్యం ఉందని సిట్ తేల్చింది. ఇందులో కేసు పెట్టిన ఫిర్యాదుదారు కూడా నిందితుడుగా ఆరోపణలు ఎదుర్కోవడం గమనార్హం. టీటీడీలో మొత్తం 12 మంది పాత్ర ఉన్నట్లు సిట్ తేల్చగా, ఇందులో అప్పటి జీఎం సుబ్రహ్మణ్యంను ఇప్పటికే అరెస్టు చేశారు. ఇక మిగిలిన 11 మందిలో ఆరుగురు టీటీడీ అదికారులు కాగా, మిగిలిన వారు టీటీడీ నియమించుకున్న డెయిరీ నిపుణులుగా చెబుతున్నారు. ఈ మొత్తం 11 మంది కల్తీ నెయ్యి వచ్చేందుకు సహకరించారని సిట్ దర్యాప్తులో తేలినట్లు చెబుతున్నారు. కాగా, నెయ్యి కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు బయటపెట్టిన వెంటనే, ఈ వ్యవహారంపై విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన జీఎం మురళీకృష్ణ కూడా నిందితుడిగానే సిట్ తేల్చడం చర్చనీయాంశమైంది.

కల్తీ నెయ్యి కేసులో ఏ25గా తిరుమల గోడౌన్ కీపర్ ఈశ్వరరెడ్డి, ఏ26గా ప్రొక్యూర్మెంట్ విభాగం పూర్వ సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ఏ27గా తిరుపతి గోడౌన్ ఇన్చార్జి వెంకటనటేశ్ బాబు, ఏ28గా పేరూరి జగదీశ్వరరెడ్డి, ఏ30గా ఫిర్యాదుదారు ప్రళయకావేరి మురళీకృష్ణ, ఏ31గా టీటీడీ గోశాల పూర్వపు డైరెక్టర్ హరినాథరెడ్డి, ఏ32 నుంచి ఏ36 వరకు టీటీడీ టెక్నికల్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులుగా నియమించిన డెయిరీ నిపుణులు మల్లం మహేందర్, వి.వెంకట సుబ్రహనియన్, ఎం.విజయభాస్కరరెడ్డి, బత్తుల సురేంద్రనాథ్, కె.జయరాజారావులను గుర్తించారు. కాగా, నిందితుల్లో ఇద్దరు రిటైర్డ్ ఉద్యోగులు ఉండగా, మరొకరి పదవీకాలం నవంబరుతోనే పూర్తయింది.

నిందితులు అంతా కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేసే డెయిరీలతో కుమ్మక్కై లడ్డూ ప్రసాదంలో కల్తీకి కారణమయ్యారని సిట్ ఆరోపిస్తోంది. ప్రధానంగా టీటీడీకి నెయ్యి సరఫరా చేసే డెయిరీలు టెండర్లలో పాల్గొనేందుకు నిజంగానే అర్హత, సామర్థ్యం ఉందా అన్నది తెలుసుకునేందుకు ఆయా డెయిరీలను టెక్నికల్ టీమ్ తనిఖీ చేసి టీటీడీకి నివేదిక ఇవ్వాల్సివుంటుంది. అయితే టెక్నికల్ టీంలో ఉన్నవారు డెయిరీలను సందర్శించకుండానే తప్పుడు నివేదికలు ఇచ్చారని సిట్ అభియోగాలు మోపుతోంది. అదేవిధంగా ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిందని తెలిసి కూడా ఆ విషయం దాచిపెట్టినట్లు సిట్ చెబుతోంది. మైసూరులోని సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ వెజిటబుల్ ఆయిల్స్ తో నెయ్యి కల్తీ అయినట్లు గుర్తించి, ఆ రిపోర్టును టీటీడీకి పంపింది. దాన్ని పరిశీలించాల్సిన సురేంద్రనాథ్ అనే టీటీడీ డెయిరీ నిపుణుడు అన్ని పారామీటర్లు సక్రమంగా ఉన్నట్లు నివేదిక సమర్పించినట్లు సిట్ గుర్తించింది. ఇలా మొత్తం నిందితులు అంతా తమతమ స్థాయిల్లో సహకరించి శ్రీవారి ప్రసాదంలో కల్తీకి కారణమయ్యారని సిట్ తేల్చిందని అంటున్నారు.

# కొత్త సీఎస్ గా సాయిప్రసాద్.. ఫిబ్రవరి వరకు విజయానంద్ కు చాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబరు 1వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకూ సీఎస్ పదవీకాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఆయన రిటైర్మెంట్ తర్వాత కొత్త ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వచ్చే ఏడాది మార్చి 1న ఆయన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

వాస్తవానికి నవంబరు 30న సీఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వచ్చే ఫిబ్రవరి 28వ తేదీ వరకు సీఎస్ విజయానంద్ పదవిలో కొనసాగుతారు. ఇక విజయానంద్ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవుతున్న సాయిప్రసాద్ 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి. 1992లో వరంగల్ జాయింట్ కలెక్టర్ గా కెరీర్ ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కొన్నాళ్లు కేంద్ర సర్వీసుల్లో కూడా సాయి ప్రసాద్ పనిచేశారు.

ఇక కొత్త సీఎస్ కానున్న సాయిప్రసాద్ వచ్చే ఏడాది మే నెలలో పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆయన పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించే అవకాశం ఉందని అంటున్నారు. ఐఐటీ ఢిల్లీ నుంచి ఎంటెక్ గ్రాడ్యుయేట్ అయిన సాయిప్రసాద్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనరుగా ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సీఎండీగా పనిచేశారు. ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ హోదాలోనూ కొన్నాళ్లు సేవలు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహిత అధికారిగా సాయిప్రసాద్ ను చెబుతారు.

కాగా, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న అధికారులు తర్వాత సీఎస్ లుగా పదోన్నతులు పొందడం ఆసక్తి రేపుతోంది. గతంలో సీఎస్ లుగా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్, కేఎస్ జవహర్ రెడ్డి కూడా గతంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పనిచేస్తూ సీఎస్ లుగా పదోన్నతులు పొందారు. ప్రస్తుతం జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జి.సాయిప్రసాద్ తాజాగా సీఎసగా నియమితులయ్యారు. ఒకే శాఖ.. ఒకే గది.. నుంచి ముగ్గురు సీఎస్‌లు అయ్యారని ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ గది ప్రత్యేక సెంటిమెంట్‌గా మారుతుందేమోనని కొందరు ఐఏఎస్‌లు అంటున్నారు.

# రికార్డ్ బద్దలు కాదు.. సరికొత్త చరిత్ర: సచిన్ ఆల్‌టైం రికార్డ్ బ్రేక్ చేసిన కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి రికార్డ్స్ బ్రేక్ చేయడం కొత్త కాదు. ప్రతి మ్యాచ్ లో ఏదో ఒక రికార్డ్ బ్రేక్ చేస్తూ క్రికెట్ లో దూసుకెళ్తాడు. అయితే ఈ సారి రికార్డ్ బద్దలు కొట్టడం కాదు సరికొత్త చరిత్ర సృష్టించాడు. అదేంటో కాదు ఒకే ఫార్మాట్ లో అత్యధిక సెంచరీలు సాధించడం. ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో కోహ్లీ సెంచరీతో సత్తా చాటాడు. 102 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న విరాట్.. ఓవరాల్ గా 120 బంతుల్లో 135 పరుగులు చేసి అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీకి వన్డే ఫార్మాట్ లో ఇది 52వ సెంచరీ కావడం విశేషం.

క్రికెట్ లో ఇప్పటివరకు ఒక ఫార్మాట్ లో ఏ ప్లేయర్ కూడా 52 సెంచరీలు చేయలేదు. సచిన్ టెండూల్కర్ టెస్టుల్లో 51 సెంచరీలు చేస్తే.. ఈ మ్యాచ్ కు ముందు కోహ్లీ వన్డేల్లో 51 సెంచరీలు చేశాడు. ప్రస్తుతం సఫారీలపై కోహ్లీ సెంచరీ కొట్టడంతో కోహ్లీ వన్డే సెంచరీల సంఖ్య 52కి చేరింది. దీంతో సింగిల్ ఫార్మాట్లో అత్యధిక? శతకాల వీరుడిగా ఉన్న టీమిండియా బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ సెంచరీతో ఒకే ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. కోహ్లీ అంతర్జాతీయ కెరీర్ లో ఇది 83వ సెంచరీ. 100 సెంచరీలతో సచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు.

సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డే విషయానికి వస్తే టీమిండియా భారీ స్కోర్ తో చెలరేగింది. ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో సొంతగడ్డపై సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ భారీ స్కోర్ చేశారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ (120 బంతుల్లో 135: 11 ఫోర్లు, 7 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టిస్తే.. రోహిత్ శర్మ (57) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. కేఎల్ రాహుల్ (60) కెప్టెన్ ఇనింగ్స్ తో సత్తా చాటాడు. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. కోహ్లీ 135 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. సౌతాఫ్రికా బౌలర్లలో బార్ట్ మాన్, బర్గర్, జాన్సెన్, బాష్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు.

# KKR తప్ప మరో జట్టుకు ఆడను.. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చిన రస్సెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026కి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. 37 ఏళ్ల రస్సెల్ ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆదివారం (నవంబర్ 30) ఇంస్టాగ్రామ్ ద్వారా రస్సెల్ ఈ విషయాన్ని వెల్లడించి ఫ్యాన్స్ కు బిగ్ షాక్ ఇచ్చాడు. తాను వేరే ఫ్రాంచైజీతో ఒప్పందం కుదుర్చుకోనని.. బదులుగా 2026 సీజన్ కోసం కేకేఆర్ సపోర్టింగ్ స్టాఫ్ లో "పవర్ కోచ్"గా చేరుతానని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తెలిపాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు కేకేఆర్ జట్టు తనను రిలీజ్ చేయడంతో రస్సెల్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

రస్సెల్ ఇంస్టాగ్రామ్ పోస్ట్ లో ఇలా ఉంది. "ఐపీఎల్‌లో నాకు కొన్ని అద్భుతమైన ప్రయాణం.. గొప్ప జ్ఞాపకాలు ఉన్నాయి. సిక్సర్లు కొట్టడం, మ్యాచ్ లు గెలిపించడం, మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ ట్రోఫీ గెలవడం వంటిని చాలా మధురమైన జ్ఞాపకాలు. నేను ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు ఇదే అత్యుత్తమ నిర్ణయం అని నాకు అనిపించింది. నేను వేరే జట్టుకు వెళ్లాలని అనుకోవడం లేదు. ఫ్యాన్స్ నాలో కొంత ఆట మిగిలి ఉందని.. నన్ను కొని సీజన్ ల పాటు ఆడమని కోరారు. అయితే ఇదే నా రిటైర్మెంట్ కు సరైన సమయం అనిపించింది". అని రస్సెల్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ రస్సెల్ ను ఈ సారి ఆ జట్టు ఫ్రాంజైజీలు రిటైన్ చేసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. దశాబ్ద కాలంగా కేకేఆర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన విండీస్ ఆల్ రౌండర్ ను ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు రిలీజ్ చేసి ఊహించని షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రస్సెల్.. గత సీజన్ లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో కేకేఆర్ రస్సెల్ ను వదులుకునేందుకు సిద్ధమైంది.కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆండ్రీ రస్సెల్ 109 మ్యాచ్‌లు ఆడి 2593 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున బౌలింగ్ లోనూ రాణించి 122 వికెట్లు పడగొట్టాడు. రస్సెల్ జట్టులో ఉన్నప్పుడు కేకేఆర్ రెండు టైటిల్స్ కూడా గెలుచుకుంది. రస్సెల్ 2014 నుండి కేకేఆర్ జట్టు తరపున ఆడుతున్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ ముందు రస్సెల్ ను కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ లో ఈ విండీస్ ఆల్ రౌండర్ 167 పరుగులు మాత్రమే చేసి 8 వికెట్లు పడగొట్టాడు. వయసు ఎక్కువగా ఉండడంతో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడం రస్సెల్ కు మైనస్ గా మారింది.

2025లో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2024 లో శ్రేయాస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతంగా ఆడి టైటిల్ గెలిచింది. 2025 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ప్లే ఆఫ్స్ కు చేరకపోవడంతో 2026 ఐపీఎల్ సీజన్ లో కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనుంది. 2026 ఐపీఎల్ సీజన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ కోచింగ్ సిబ్బందిలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసింది. జట్టుకు కొత్త ప్రధాన కోచ్ గా అభిషేక్ నాయర్ నియమించిన కేకేఆర్.. గురువారం (నవంబర్ 13) షేన్ షేన్ వాట్సన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా ప్రకటించింది. తాజాగా న్యూజిలాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీని కొత్త బౌలింగ్ కోచ్‌గా నియమించుకున్నారు.

# వన్డేల్లో రోహిత్ శర్మ సరికొత్త రికార్డు.. అఫ్రిది రికార్డు తెరమరుగు

**వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డు నెలకొల్పిన రోహిత్ శర్మ**

**పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది రికార్డు బద్దలు**

**అఫ్రిది కంటే 100 ఇన్నింగ్స్‌లు వేగంగా ఈ ఘనత సాధించిన హిట్‌మ్యాన్**

**ఈ మ్యాచ్‌లో 57 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడిన రోహిత్**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (352) బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలో, పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న రికార్డును 'హిట్‌మ్యాన్' అధిగమించాడు. ఇవాళ దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో రోహిత్ శర్మ ఈ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.ఈ మ్యాచ్‌కు ముందు అఫ్రిది (351 సిక్సర్లు) రికార్డును సమం చేయడానికి రోహిత్‌కు రెండు సిక్సర్లు అవసరమయ్యాయి. ఆఫ్ స్పిన్నర్ ప్రినిలాన్ సుబ్రాయెన్ బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ షాట్లతో అఫ్రిది రికార్డును సమం చేశాడు. ఆ తర్వాత మార్కో జాన్‌సెన్ బౌలింగ్‌లో తన ఫేవరెట్ పుల్ షాట్‌తో మరో సిక్సర్ బాది ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. 38 ఏళ్ల వయసులోనూ తనదైన శైలిలో బ్యాటింగ్ కొనసాగిస్తూ ఈ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. విశేషమేమిటంటే, అఫ్రిది కంటే దాదాపు 100 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి రోహిత్ ఈ మైలురాయిని చేరుకోవడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో ఆరంభంలోనే 1 పరుగు వద్ద టోనీ డి జోర్జి క్యాచ్ జారవిడచడంతో రోహిత్‌కు లైఫ్ లభించింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. నిలదొక్కుకున్నాక బౌండరీలతో విరుచుకుపడ్డాడు. రికార్డు సాధించిన తర్వాత దూకుడుగా ఆడుతూ యన్‌సెన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కోహ్లీతో చర్చించినా డీఆర్ఎస్ తీసుకోకుండా పెవిలియన్‌కు చేరాడు. మొత్తం 51 బంతులాడిన రోహిత్ 5 ఫోర్లు, 3 సిక్సులతో 57 పరుగులు చేశాడు. ఈ రికార్డుతో క్రిస్ గేల్, ధోనీ, జయసూర్య వంటి దిగ్గజాల సరసన రోహిత్ అగ్రస్థానంలో నిలిచాడు.

# డైరెక్టర్ కోసం హీరో వెయిటింగ్ !



సప్తమి గౌడ వెల్వెట్ చీరలో అబ్బురపరుస్తుంది





అనన్య పాండే తన ఫేవరెట్ లుక్స్‌లో ఒకదాన్ని షేర్ చేసింది

అన్నీ అనుకున్నట్లు జరిగితే - ఎల్ సీ యూ - నుంచి - ఖైదీ 2 - ఇప్పటికే మొదలవ్వాలి. కానీ కార్తీ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉండగా, లోకేష్ కనగరాజ్ తన పనుల్లో తాను బిజీగా ఉన్నాడు. మరి ఈ డిలేకి కారణం ఏంటి? అంటే? కొన్నాళ్ల పాటు డైరెక్షన్ పక్కన బెట్టి హీరోగా లక్ చెక్ చేసుకోవడమే. %-%కూలీ%-% రిలీజ్ అనంతరం లోకేష్ కనగరాజ్ హీరోగా మ్యాకప్ వేసుకున్న సంగతి తెలిసిందే. అరుణ్ మాథేశ్వర్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. లోకేష్ మార్క్ క్రైమ్ థ్రిల్లర్ కావడం..హీరో ఛాన్స్ అనే సరికి లోకేష్ కూడా వెయిటింగ్ ఎందుకునుకున్నాడో? ఏమో గానీ మారు మాట్లాడకుండా పట్టాలెక్కించాడు ప్రాజెక్ట్.

**డిసెంబర్ లో రెండు రిలీజ్ లతో:**

డీసీ%-% అనే టైటిల్ తో తెరకెక్కుతోన్న చిత్రమిది. మరి ఈ సినిమా రిలీజ్ ఎప్పుడు అంటే వచ్చే ఏడాది సమ్మర్ వరకూ రిలీజ్ కాదు. మరి %-%ఖైదీ2%-% మొదలయ్యేది ఎప్పుడు? అంటే రిలీజ్ తర్వాతేనని తెలుస్తోంది. దీంతో లోకేష్ కోసం కార్తీ వెయిట్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కార్తీ హీరోగా %-%మార్షల్%-% అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా తప్ప మరే సినిమా షూటింగ్ దశలో లేదు. కార్తీ నటించిన - వా వాతయార్ - ఇప్పటికే రిలీజ్ కు రెడీ గా ఉంది. డిసెంబర్ లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కార్తీ నటిస్తోన్న మరో చిత్రం - సర్దార్ - 2 కూడా షూటింగ్ పూర్తి చేసుకుంది.

**కార్తీకి ఇదో కొత్త ఎక్స్ పీరియన్స్:**

ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో రిలీజ్ అవుతుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి కార్తీ కేవలం ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. ఆ రెండు రిలీజ్ అయితే వాటి నుంచి పూర్తిగా రిలీవ్ అవుతాడు. - మార్షల్ - కూడా మరో రెండు..మూడు నెలల్లో షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత - ఖైదీ 2 - మొదలయ్యే వరకూ కార్తీకి వెయిటింగ్ తప్పదు. ఆ వెయిటింగ్ లోకేష్ వల్లే. ఇలా డైరెక్టర్ కోసం హీరో వెయిట్ చేయడం అన్నది కార్తీ అనుభవంలో ఇదే తొలిసారి కావొచ్చు.

**కొత్త కథలు వినే ఛాన్సుంది:**

సాధారణంగా హీరోల కోసం డైరెక్టర్లు వెయిట్ చేస్తుంటారు. కానీ లోకేష్-కార్తీ మధ్య సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. మరి ఈ గ్యాప్ లో కార్తీ ఏం చేస్తాడు? అంటే కొత్త కథలు వినడానికి అవకాశం ఉంది. - మార్షల్ - కూడా నత్తనడకన షూటింగ్ జరుతుంది. దీంతో కార్తీ కి సమయం ఎక్కువగానే దొరుకుతుంది. షూటింగ్ ఉంటే చేయడం లేదంటే కథలు వినడంపైనే దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com